


# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



రేపే లాసెట్ ఆన్‌లైన్ రాత పరీక్ష..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 06 జూన్, 2025 | సంపుటి : 04 / సంచిక : 125/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## మళ్లీ దద్దరిల్లిన...

# దండకారణ్యం..!!

### మావోయిస్టు పార్టీ అగ్రనేత సుధాకర్ మృతి!

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంకి చెందిన సుధాకర్ అలియాస్ సింహాచలం.. 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పని చేస్తున్నారు. బీజాపూర్ జాతీయపార్కు వద్ద సీనియర్ నక్సల్ క్యాడర్లు ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. అనంతరం గురువారం తెల్లవారు జామునుంచి వరుస కాల్పులు నిర్వహించాయి..



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో గురువారం (జూన్ 5) మారో మారు భద్రతా దళాలు ఎన్‌కౌంటర్ నిర్వహించాయి. ఈ దాడిలో మావో యిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతి చెందారు. ఆయనపై రూ.40 లక్షల రివార్డు ఉంది. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంకి చెందిన సుధాకర్ అలియాస్ సింహాచలం.. 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పని చేస్తున్నారు. బీజాపూర్ జాతీయపార్కు వద్ద సీనియర్ నక్సల్ క్యాడర్లు ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. అనంతరం గురువారం ఉదయం ఈ ఆపరేషన్ జరిగింది. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించింది. ఉమ్మడి దళాలు, నక్సల్స్ మధ్య ఈ తెల్లవారుజాము నుంచి కాల్పులు జరిగాయి.

**గత నెలలో నంబల కేశవ్ రావు కూడా..** ఈ ఎన్‌కౌంటర్‌లో మోస్ట్ వాంటెడ్ నక్సల్,

..2వ పేజీలో



అమరావతి పరిధి అనంతవరం ఏడీసీఎల్ పార్కులో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణతో కలిసి సీఎం మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.





## గత ప్రభుత్వంలో సీఎం హెలికాప్టర్‌లో వస్తున్నా...

చంద్రబాబు – పవన్ కల్యాణ్
ఏ వన మహోత్సవం

# చెట్లు నరికేశారు

## నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటుతున్నాం

- ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణతో కలిసి మొక్కలు నాటారు
- రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది
- అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి
- గత ప్రభుత్వం చెట్లు నరకడం తప్ప సంరక్షించింది లేదు
- అలా నరికితే కొన్ని దేశాల్లో జైల్లో పెడతారు..
- మొక్కలు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది? : ఏపీ సీఎం చంద్రబాబు
- స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు.. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ...
- చెట్టు లేని జీవితాన్ని ఊహించలేం...
- పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా ఏదైనా సాధించి మాట్లాడతా..
- ఒకప్పుడు ఇంటి చిరునామాకు చెట్లే ఆనవాళ్లుగా ఉండేవి..
- ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారు..
- 50 శాతం పచ్చదనం లక్ష్యం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తాం : పవన్ కల్యాణ్

2లో



# ఇది పేదల ప్రభుత్వం..!!

## ఆత్మనిర్భర్‌కు కట్టుబడ్డాం

### పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయటపడ్డారు

- ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో ప్రజలను పేదరికం నుంచి బయటపడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం..
- ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయి
- పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి
- మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తికానుంది
- 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది
- ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలి : మోదీ

2లో

పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో ప్రజలను పేదరికం నుంచి బయటపడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు ఆయన అభివర్ణించారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయ



ఎన్‌డీఏ సర్కారు పేదలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 25 కోట్ల మందిని తమ ప్రభుత్వం పేదరికం నుంచి బయట పడేసిందన్నారు.

న్నారు. "పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను





## ఈ గొప్ప అవకాశం

# నాకే దక్కింది..

### తన నివాసంలో 'సిందూర' మొక్క నాటిన ప్రధాని

ఈ మొక్క మన దేశ మహిళా శక్తి, శౌర్యం, స్ఫూర్తికి బలమైన చిహ్నంగా నిలుస్తుంది

పహల్గాంలో ఉగ్రవాదులు మహిళల నుదుటి సిందూరాన్ని తుడిపేశారు...

ప్రధాని మోదీ తన అధికార నివాసంలో 'సిందూర' మొక్కను నాటారు. 'ఎక్స్'లో పంచుకుంటూ ప్రత్యేక పోస్టు పెట్టారు.

..2లో..

**దిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలోని తన అధికార నివాస ప్రాంగణంలో 'సిందూర' మొక్కను నాటారు. బంగ్లాదేశ్ విముక్తి కోసం 1971లో పాకిస్థాన్‌తో భారత్ చేసిన యుద్ధంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన మహిళా బృందం ఇచ్చిన ఈ మొక్కను.. పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాటారు. అందుకు సంబంధించిన ఫొటోలను 'ఎక్స్'

సూర్య



# గత ప్రభుత్వంలో సీఎం హెలికాప్టర్‌లో వస్తున్నా చెట్లు నరికేశారు

**నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటుతున్నాం....ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం**

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణతో కలిసి మొక్కలు నాటారు....రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది**

**అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి...గత ప్రభుత్వం చెట్లు నరకడం తప్ప సంరక్షించింది లేదు**

**అలా నరికితే కొన్ని దేశాల్లో జైల్లో పెడతారు......మొక్కలు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది? : ఏపీ సీఎం చంద్రబాబు**

**స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు.. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ... ..చెట్టు లేని జీవితాన్ని ఊహించలేం...**

**పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా ఏదైనా సాధించి మాట్లాడతా.. ఒకప్పుడు ఇంటి చిరునామాకు చెట్లే ఆనవాళ్లుగా ఉండేవి..**

**ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారు.....50 శాతం పచ్చదనం లక్ష్యం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తాం : పవన్ కల్యాణ్**

**అనంతవరం ఏడీసీఎల్ పార్కులో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని ఏపీ సీఎం చంద్రబాబు ప్రారంభించారు.**

**అమరావతి :** నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటుతున్నామని



ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అమరావతి పరిధి అనంతవరం ఏడీసీఎల్ పార్కులో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. "రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి. గత ప్రభుత్వం చెట్లు నరకడం తప్ప సంరక్షించింది లేదు. అప్పుడు సీఎం హెలికాప్టర్‌లో వస్తుంటే కూడా చెట్లు నరికారు. అలా నరికితే కొన్ని దేశాల్లో జైల్లో పెడతారు. మొక్కలు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది?



**స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు.. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ...** గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసింది. " అని చంద్రబాబు అన్నారు.

**చెట్టు లేని జీవితాన్ని ఊహించలేం: పవన్ కల్యాణ్**

పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా ఏదైనా సాధించి మాట్లాడతానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. చెట్టు లేని జీవితాన్ని ఊహించలేమని చెప్పారు. ఒకప్పుడు ఇంటి చిరునామాకు చెట్లే ఆనవాళ్లుగా ఉండేవని తెలిపారు. ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారని పేర్కొన్నారు. 50 శాతం పచ్చదనం లక్ష్యం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని వివరించారు.

# ఇది పేదల ప్రభుత్వం..!!

**(మొదటిపేజి తరువాయి)** కల్పించాయి. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారు" అని పేర్కొన్నారు. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తికానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

# ఈ గొప్ప అవకాశం నాకే దక్కింది..

**(మొదటిపేజి తరువాయి)** వేదికగా పంచుకున్న ఆయన ప్రత్యేక పోస్టు పెట్టారు. "బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్థాన్‌తో భారత్ చేసిన యుద్ధంలో కచ్‌కు చెందిన తల్లులు, సోదరీమణులు తమ వీర పరాక్రమాలను ప్రదర్శించారు. ఇటీవల నేను గుజరాత్‌లో పర్యటన చేసిన సమయంలో ఆ మహిళా బృందం నన్ను కలిసింది. అప్పుడే వారు నాకు ఈ మొక్కను అందించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటారు. ప్రధానమంత్రి నివాసంలో ఈ మొక్కను నాటే గొప్ప అవకాశం నాకు దక్కినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ మొక్క మన దేశ మహిళా శక్తి, శౌర్యం, స్ఫూర్తికి బలమైన చిహ్నంగా నిలుస్తుంది" అని ప్రధాని మోదీ పోస్టు చేశారు. అందుకు సంబంధించిన ఫొటోలను జత చేశారు. కాగా.. పహల్గాంలో ఉగ్రవాదులు మహిళల నుదుటి సిందూరాన్ని తుడిపేశారు. ఈ ఘటన తర్వాత ప్రతీకారానికి సిద్ధమైన భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌పై దాడులు నిర్వహించింది. ఈ క్రమంలోనే 1971 యుద్ధంలో భాగమైన మహిళా బృందం ప్రధానికి 'సిందూర' మొక్కను బహూకరించింది. మోదీ మొక్క నాటుతున్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# మళ్లీ దద్దరిల్లిన దండకారణ్యం..!!

**(మొదటిపేజి తరువాయి)** కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్‌ను భద్రతా దళాలు కాల్చి చంపాయి. మరోవైపు మే నెలలో ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో బసవరాజు



అలియాస్ నంబల కేశవ్ రావు మృతి చెందారు. నక్సల్స్ బలమైన కోటగా పేరుగాంచిన దట్టమైన అబుజ్మద్ అడవులలో జిల్లా రిజర్వ్ గార్డ్ నేతృత్వంలో జరిగిన ఉమ్మడి ఆపరేషన్‌లో మృతి చెందిన 30 మంది నక్సల్స్‌లో ఆయన ఒకరు. నిషేధిత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు 1970ల చివరి నుంచి నక్సలైట్ ఉద్యమంలో భాగంగా ఉన్నారు. అత్యంత భయంకరమైన వ్యూహకర్తలలో ఆయన ఒకరు. కేశవరావుపై రూ. 1.5 కోట్ల రివార్డు కూడా ఉంది. అనేక రాష్ట్రాలలో భద్రతా దళాలపై పలుమార్లు ప్రాణాంతక దాడులు జరిపారు. ఆయనను భద్రతా దళాలు కాల్చి చంపడంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఆపరేషన్‌ను నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్ రావు మృతి నక్సల్ ఉద్యమానికి పెద్ద దెబ్బని చెప్పాలి. ఇక ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో సోమవారం 16 మంది నక్సలైట్లు లొంగిపోయారు. వీరిలో ఆరుగురు రూ. 25 లక్షల రివార్డు అందుకున్నారని పోలీసులు తెలిపారు.

## పర్యావరణ దినోత్సవ వేళ పదో తరగతి టాపర్లలో కలిసి

# మొక్కలు నాటిన కిషన్ రెడ్డి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో మొక్కలు నాటారు. విద్యార్థులను పర్యావరణ పరిరక్షకులుగా మారాలని ప్రోత్సహించడంతో పాటు ప్లాస్టిక్ కాలుష్యం తగ్గింపుపై దృష్టి పెట్టాలని సూచించారు. బొగ్గు, గనుల శాఖ పర్యావరణ పరిరక్షణలో కీలకంగా పనిచేస్తుందని చెప్పారు.**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని తన అధికార నివాసం (6, అశోకా రోడ్) వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పదో తరగతి పరీక్షల్లో టాప్ ప్లేసుల్లో నిలిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వారికి అభినందనలు తెలిపిన మంత్రి, పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడడానికి గ్రామస్థాయిలో కృషి చేస్తున్నవారిని కిషన్ రెడ్డి ప్రశంసించారు. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం%ొ% ప్లాస్టిక్ కాలుష్యం వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంచడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వినియోగం చేయడం, పునరాలోచించడం వంటి చర్యలపై ఫోకస్ పెట్టింది. పర్యావరణ పరిరక్షణలో బొగ్గు, గనుల శాఖ కీలక కార్యక్రమాలు తన ఎక్స్ పోస్ట్‌లో కిషన్ రెడ్డి హైలెట్ చేశారు.



అవేంటో దిగువన తెలుసుకుందాం..

**గనుల భూమి పునర్వినియోగం:** ఈ ఆర్థిక సంవత్సరంలో 2,459 హెక్టార్ల గనుల భూమిని పార్కులు, అటవీ ప్రాంతాలుగా మార్చారు. 54 లక్షల మొక్కలు నాటారు.

**సౌరశక్తి ప్రోత్సాహం:** 2025-26 నాటికి 3 గిగావాట్ల సౌరశక్తి సామర్థ్యాన్ని, 2030 నాటికి 9 గిగావాట్ల సామర్థ్యానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నారు

**శక్తి మార్పిడి:** బొగ్గు ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ, భారతదేశం పునరుత్పత్తి శక్తికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

**ఖనిజ భద్రత:** గ్రీన్ టెక్నాలజీల కోసం ముఖ్యమైన ఖనిజాల భద్రతను పెంపొందించేందుకు రూ. 16,300 కోట్ల వ్యయంతో ప్రణాళిక రూపొందించారు.

# రేపే లాసెట్ ఆన్‌లైన్ రాత పరీక్ష..

**ఒకే రోజు మూడు విడతలు! ఒక్క నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ..**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లా కాలేజీల్లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాలకు జూన్ 6వ తేదీన లాసెట్ నిర్వహించనున్న సంగతి తెలిసింది. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు..





**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లా కాలేజీల్లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాలకు జూన్ 6వ తేదీన లాసెట్ నిర్వహించనున్న సంగతి తెలిసింది. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జూన్ 6వ తేదీన మూడు విడతలుగా ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 57,715 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సుకి 41,210 మంది, అయిదేళ్ల ఎల్ఎల్‌బీకి (ఇంటర్ విద్యార్హతతో రాసే ప్రవేశ పరీక్ష) 11,695 మంది, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుకు 4,810 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే ఈ పరీక్షల హాల్ టికెట్లను కూడా జారీ చేశారు. వీరందరికీ శుక్రవారం (జూన్ 6) రాత పరీక్ష నిర్వహించనున్నట్లు లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమతోపాటు హాల్‌టికెట్లు తప్పనిసరిగా తీసుకురావాలని, ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదని ఆమె స్పష్టం చేశారు.

**జూన్ 23 వరకు ఎస్సీ మహిళా గురుకుల డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు..** తెలంగాణ ఎస్సీ మహిళా గురుకుల డిగ్రీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలకు అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలైంది. ఆసక్తి కలిగిన విద్యార్థినులు జూన్ 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుతో పాటు పదోతరగతి మార్కుల మెమో, ఇంటర్‌మార్కుల మెమోను జత చేయాలని, అలాగే ఈ ఏడాది జనవరి 1 తరువాత జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఐదు పాస్‌పోర్టు ఫొటోలు తీసుకుని సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలకు గురుకుల వెబ్‌సైట్‌తోపాటు 040-23391598 ఫోన్ నంబరును సంప్రదించవచ్చని సూచించారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజన్‌పై

# రేవంత్ సర్కార్ ఆగ్రహం..

**కీలక అధికారి సస్పెన్షన్**

**ఎర్రగడ్డలోని మానసిక వైద్యశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫరా కాంట్రాక్టర్‌ను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా.. ఆర్ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలో ఒకరు మరణించగా.. చాలామంది అనారోగ్యానికి గురయ్యారు.**



ఎర్రగడ్డలోని మానసిక వైద్యశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫరా కాంట్రాక్టర్‌ను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా.. ఆర్ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలో ఒకరు మరణించగా.. చాలా మంది అనారోగ్యానికి గురయ్యారు. ఈ ఘటన తెలంగాణ వ్యాప్తంగా కలకలం రేపింది. 92 మంది రోగులు అనారోగ్యానికి గురయ్యారని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. అస్వస్థతకు గురైన బాధితులను పరామర్శించిన మంత్రి.. రోగులకు అందుతున్న వైద్యంపై అడిగి తెలుసుకున్నారు. ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఘటనపై మంత్రి విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఆస్పత్రి డైట్ కాంట్రాక్టర్‌ను తొలగించాలని మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. అస్వస్థతకు గురైన వారందరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. డైయిట్ కారణంగానే ఈ ఫుడ్ పాయిజాన్ జరిగినట్లుగా తెలుస్తోందని అన్నారు. అనారోగ్యం పాలైన వారిలో తీవ్రంగా ఉన్న 18 మందిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించామని మంత్రి దామోదర రాజనర్సింహ వివరించారు. మిగతా రోగులని గాంధీ, ఉస్మానియాతో పాటు మొత్తం ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయని వెల్లడించారు. అనారోగ్యం పాలైన వారి ప్రాణాలకు ప్రమాదం లేదని.. వారు మరో రెండు రోజుల్లో కోలుకుంటారని వైద్యులు తెలిపారని చెప్పారు. ఇక్కడ డైట్ చూసుకునే కాంట్రాక్టర్ పనితీరు సైతం సరిగా లేదని సమాచారం అందిందని.. అతని కాంట్రాక్ట్ రద్దు చేశామని తెలిపారు మంత్రి దామోదర రాజనర్సింహ. జరిగిన ఘటనపై ఒక కమిటీని నియమించాయని.. కమిటీ రిపోర్టు రాగానే బాధ్యులపై చర్యలు ఉంటాయని అన్నారు.

# సముద్ర తీరంలో ఉన్న ఈ ఆలయాలను చూడడం ఓ అద్భుతం..

**మన వాస్తుశిల్పానికి ప్రతీక..**

చాలామంది గుజరాత్ కి వెళ్తారు. అక్కడ ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన సోమనాథ ఆలయాన్ని దర్శించుకుని వచ్చేస్తారు. అయితే తీరప్రాంత ఆధ్యాత్మిక స్వర్గధామం గుజరాత్ లో యాత్రికులు, పర్యాటకులు సందర్శించేందుకు అద్భుతమైన ఆలయాలు ఉన్నాయి. అవును ఈ రోజు రాష్ట్రంలోని సముద్ర తీరంలో ఉన్న ఆ ఐదు ఆలయాలు ఏమిటి? ఏ సమయంలో సందర్శించాలి తెలుసుకుందాం.. చాలామంది గుజరాత్ కి వెళ్తారు. అక్కడ ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన సోమనాథ ఆలయాన్ని దర్శించుకుని వచ్చేస్తారు. అయితే తీరప్రాంత ఆధ్యాత్మిక స్వర్గధామం గుజరాత్ లో యాత్రికులు, పర్యాటకులు సందర్శించేందుకు అద్భుతమైన ఆలయాలు ఉన్నాయి. అవును ఈ రోజు రాష్ట్రంలోని సముద్ర తీరంలో ఉన్న ఆ ఐదు ఆలయాలు ఏమిటి? ఏ సమయంలో సందర్శించాలి తెలుసుకుందాం.. నీలకంఠధామ స్వామినారాయణ ఆలయం స్వామినారాయణుడికి అంకితం చేయబడిన ఒక గొప్ప ఆధ్యాత్మిక ఆలయం. దీని నిర్మాణం ఒక అద్భుతం. ఈ ఆలయ సముదాయం అనేక ఎకరాలలో విస్తరించి ఉంది. సముద్ర తీరంలో తోటలు, లైట్ షోలు, హారతులతో కూడిన దైవ దర్శనం భక్తులకు ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుంది. దీని నిర్మాణం, నిశ్శబ్ద వాతావరణం భక్తులకు విశ్రాంతి.. మానసిక ప్రశాంతతని ఇచ్చే ప్రదేశంగా చేశాయి. సందర్శకులు ఆలయ భోజనశాలలో ధ్యాన సెషన్లలో పాల్గొనవచ్చు. ఇక్కడ అందించే శాఖాహార భోజనాలను ఆస్వాదించవచ్చు. ఈ ఆలయాన్ని సందర్శించడానికి ఉత్తమ సమయం నవంబర్ నుంచి ఫిబ్రవరి..ఆలయం తెరచి ఉండే సమయం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నీలకంఠధామ స్వామినారాయణ ఆలయం స్వామినారాయణుడికి అంకితం చేయబడిన ఒక గొప్ప ఆధ్యాత్మిక ఆలయం. దీని నిర్మాణం ఒక అద్భుతం. ఈ ఆలయ సముదాయం అనేక ఎకరాలలో విస్తరించి ఉంది.

# చెట్టు ఒక జీవితంతో సమానం

**చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి**

**బుచ్చిరెడ్డిపాలెం జూన్ 05 సూర్య న్యూస్:** చెట్టు ఒక జీవితంతో సమానమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి అన్నారు.




గురువారం నగర కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ , వార్డు కౌన్సిలర్లతో కలిసి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్ఎన్ఆర్ హైస్కూల్ నుంచి బెజవాడ గోపాల్ రెడ్డి పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమం చేశారు. ప్లాస్టిక్ కప్పులు వద్దు మట్టి కప్పులే ముద్దు, చెట్టును నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ నిర్వహించుకోండి

**మహానంది జూన్05 సూర్య న్యూస్:** ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ నిర్వహించుకోవాలని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి ముస్లిం సోదరులకు గురువారం



తెలియజేశారు. మహానంది పోలీస్ స్టేషన్ ఆవరణలో ముస్లిం సోదరులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో, సోదర భావంతో కలిసిమెలిసి బక్రీద్ నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా గొడవలకు ,అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదని చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగను పండుగ వాతావరణం లోనే నిర్వహించుకోవాలని విద్వేషాలకు ఇతర అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా సామరస్య పూర్వక వాతావరణంలో బక్రీద్ పండుగను పార్టీలకు అతీతంగా ముస్లిమ్ సోదరులు నిర్వహించుకోవాలని మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి ముస్లిం సోదరుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచితేనే పర్యావరణ రక్షణ

**మహానంది జూన్ 05 సూర్య న్యూస్ :** మొక్కలు పెంచుతూనే పర్యావరణ రక్షణ కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ పీర్ భాష అన్నారు. మహానంది మండల కేంద్రం




ఏం తిమ్మాపురం గ్రామంలోని తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు స్కౌట్ మాస్టర్ డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా పీర్ భాష మాట్లాడుతూ పరిశ్రమలు పెరుగుతుండటంతో అవి వెదజల్లే కాలుష్యం వాతావరణాన్ని పూర్తిగా కలుషితం చేస్తున్నాయి. గాలి, నీరు, ఆహారం సమస్తం కలుషితమవుతున్నాయి అని అన్నారు. డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి మనకిచ్చిన వనరులను మనం అవసరానికి మించి వాడుకుంటున్నాం. ఇప్పుడు ఫలితాన్ని అనుభవిస్తున్నాం. కార్బన్‌మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి విషపూరిత వాయువులు వాతావరణంలో ఎక్కువ కావడంతో క్రమంగా భూమి వేడెక్కుతోంది. అడవులు, జల వనరులు తగ్గిపోతున్నాయని అన్నారు. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అసిఫాభాను, వెంకటలక్ష్మి, సుకన్య, నజిమున్నీసా బేగం మరియు స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరం ఓ మొక్క నాటుదాం :చింతల శ్రీను

**సీతారామపురం మే0 5 సూర్య న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరం ఓ మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీను పేర్కొన్నారు.



గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంఈఓ మస్తాన్ వలి తో కలిసి ఆయన మొక్కలను నాటి నీరు పోశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి మొక్కలు నాటి వృక్షాలుగా పెంచాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరము మొక్కలను నాటి అవి పెరిగేలా శ్రద్ధ తీసుకొని బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్పు ప్రభాకర్ రాజు, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు నేలటూరి జాషువా, టిడిపి సీనియర్ నాయకుడు గాజులపల్లి చంద్రా రెడ్డి, జిల్లా బీసీ సెల్ నాయకుడు తురకా వెంకటేశ్వర్లు, నాయకులు ఇజ్రాయిల్, పసుపులేటి వికాస్ బాబు, దేవర వెంకటేశ్వర్లు, కరుణాకర్ రెడ్డి, కానాల సిద్దయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఖలీల్ పాల్గొన్నారు.

**ఐప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో**

# మొక్కలు నాటిన ఎస్సై రఘునాధరావు

**జగ్గంపేట జూన్ 05 సూర్య న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జగ్గంపేట పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటిన జగ్గంపేట ఎస్సై రఘునాధరావు



వారు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో మానవుడు బ్రతకాలంటే ప్రతి మనిషికి ఆక్సిజన్ అందాలి అది అందాలంటే చెట్లు పెరగాలి కానీ అనేక కలుషితమైన ఫ్యాక్టరీల వల్ల అనేక కారణాలతో చెట్లు నరికిస్తున్నారు ప్రతి పౌరుడు కూడా తన తోటి వారి కోసం తన కోసం ఒక చెట్టును నాటాలి మీ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా చనిపోతే వారి తరుపున ఒక మొక్క నాటాలి మరియు ఈ ప్రపంచంలో మానవుడు అనే వాడు ఈ నినాదం ఎప్పుడు వినే ఉంటాడు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు ఈ నినాదాన్ని తను నిర్వర్తిస్తే ఈ ప్రపంచంలో నీటి కొరత ఉండదు మంచి ఆరోగ్యం లభిస్తుంది అంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట పోలీస్ వారు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# వెన్నుపోటు చరిత్ర జగన్‌కే చెల్లు

**జగన్ మాయమాటలను ప్రజలు నమ్మరు...కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి**

**జిల్లా జడ్పిటిసి ల సంఘం మాజీ అధ్యక్షుడు మీనాక్షి నాయుడు**

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 05 సూర్య న్యూస్ :** తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే చెందుతుందని జెడ్పిటిసి ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఏ రూ రు మీనాక్షి నాయుడు అన్నారు. గురువారం ఆయన కర్నూలు జిల్లా చిప్పగిరి లో విలేకరులతో మాట్లాడుతూ.... 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ, చెల్లెలు వైయస్ షర్మిల రెడ్డి ని పార్టీకి దూరం చేశారని ఆయన పేర్కొన్నారు. పార్టీకి సేవలందించి గెలుపు బాటలో కీలకపాత్ర వహించిన తల్లి చెల్లిని దూరం చేసిన జగన్ రెడ్డి వెన్నుపోటు దారుడు కాద అంటూ ఆయన ప్రశ్నించారు. ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ ప్రజల ముందుకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి 2024 గెన్నెలతో ప్రజలతో ఛీ కొట్టించుకున్నారని ఆయన విమర్శించారు. అలాంటి వ్యక్తి





ముఖ్యమంత్రి చంద్రబాబును వెన్నుపోటు దారుడు అనడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. కూటమిపాలనలో రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని ఏడాది కాలంలో రూ కోట్ల వ్యయంతో రహదారులు తాగునీటి పథకాలు సీసీ రోడ్లు మురుగు కాలువలు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారని గ్రామాల్లోకి వెళితే వైకాపా నాయకులకు అభివృద్ధి కనిపిస్తాయని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వ తాతలకు రు. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేలు ప్రతి నెల ఒకటో తారీఖున వాళ్ళ ఇంటికి వెళ్లి పెన్షన్ ఇస్తున్నారని మీనాక్షినాయుడు అన్నారు. మెగా డీఎస్సీ విడుదల, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ పథకాలు వైకాపా నాయకుల కనిపించవా అని ఎద్దేవా చేశారు. త్వరలో తల్లికి వందనం, సుఖీభవ పథకాలు అమలు అవుతాయని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్డోన వెంకటేష్, సతీష్, ఏరూరు మిరప కాయల చంద్ర, విశ్వనాథ్, నరసింహులు, రామాంజనే యులు, సర్పంచులు పురుషోత్తం సుశీలమ్మ, సురేష్, సంగాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**శాంతి రామ్ ఇంజనీరింగ్ కళాశాల తరపున జేఎన్ టీ యుఏ నుండి**

# పిహెచ్ డి డిగ్రీ పొందడం గర్వకారణం

**పాణ్యం జూన్ 05 సూర్య న్యూస్:** నంద్యాల కు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన నానావత్ వేంకటేష్ నాయక్ సహకార ఇ-లెర్నింగ్



కోర్సు సిఫార్సుదారు యొక్క క్లౌడ్ అసిస్టెడ్ టెక్నిక్‌ల రూపకల్పన అనే అంశంపై చేసిన పరిశోధనకు జెఎన్ టి యుఏ నుండి పిహెచ్ డి డిగ్రీని అందుకోవడం ఎంతో గర్వకారణంగా ఉంది. ఈ పరిశోధనకు మార్గదర్శిగా జెఎన్ టియుఏ కు చెందిన ప్రొఫెసర్ డా. కె. మాధవి సేవలందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎమ్.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ, నానావత్ వేంకటేష్ నాయక్ తమ పరిశోధనలో చూపిన అంకితభావం,పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉన్న అంశాల ఎంపిక, మరియు శ్రమను అభినందిస్తూ,ఈ విజయంతో విద్యా రంగానికి కొత్త దిశ చూపించారని తెలిపారు. ఆయన సాధించిన ఈ గౌరవనీయమైన విజయం భవిష్యత్ పరిశోధకులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల తరపున ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# అందరికి అందుబాటులో టి ట్రీ కేఫ్..!

**టి ట్రీ కేఫ్ ను ప్రారంభించిన చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి**

**బుచ్చిరెడ్డిపాలెం జూన్ 05 సూర్య న్యూస్:** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని కొత్త బస్టాండ్ సెంటర్లో తువ్వర అశోక్ , పిల్లిళ్ల సుకుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన కేఫ్





ను చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఫ్ యజమాని వారి బంధువులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా పూజలను నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ అందుబాటులో రుచిక రమైన , శుచికరమైన టి ఆహ్లాదమైన వాతావరణంలో అందరికీ అందుబాటులో లభ్యమవుతుంద న్నారు. నగర పంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టిడిపి నాయకులు ఎం వి శేషయ్య, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీల నిర్మాణం...

# పూర్తయ్యే దెన్నదో...

**తిమ్మాపురం ఆదర్శ పాఠశాల**

**జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీల అసంపూర్తి గా నిలిచిన పనులు**

**మహానంది జూన్05 సూర్య న్యూస్ :** ఈ ఫోటోలో మహానంది మండలం ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాల మరియు బాలికల వసతి గృహం ఉత్తరం వైపు తూర్పు వైపు పెండింగ్లో ఉన్న



ప్రహరీ గోడ, దాదాపు50 లక్షల తో పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ కట్ట వలసింది ఉండగా 75% పనులు పూర్తి కావాల్సింది ఉంది. పనులు చేసే గుద్దదారులు నిధులు ఉన్న వరకు పనులు చేసి ఆపేశారు. ఈ వసతి గృహం లో 8 వ తరగతి నుంచి ఇంటర్ వరకు 100 విద్యార్థులలు ఉన్నారు. పాఠశాలలో మొత్తం700 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇలాంటి పాఠశాలకు అసంపూర్తి పనులు లకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తే ఎలాంటి సమస్య ఉండదు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యనుఅందిందేదుకు ఎన్డీఏ ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుంది. ముఖ్యంగా ఒకటవ తరగతి నుంచి విద్యార్థులకు సౌకర్యాలు, ఇద్దరు వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తుంది. గత ప్రభుత్వం ఆయం లో మొదలు పెట్టిన ప్రహరీ పనులు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. ఒక్క మండలం లో కనీసం మూడు నాలుగు పాఠశాలలకు చెందిన ప్రహరీ పనులు నిలిచిపోయాయి. మహానంది మండలంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో పరిస్థితి ఇలాగే ఉంది. పాఠశాల ఆవరణంలో ఉన్న వసతి గృహం లో వందమంది బాలికలు ఉన్నారు. కానీ ప్రహరీ గోడ ఏడు సంవత్సరాలుగా నిర్మాణంలోనే ఉంది. అది ఎప్పుడు పూర్తవుతుందో ఎవరికీ తెలదని గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. పాఠశాల ప్రహరీ పనులు పూర్తి అయితే అందరికీ సౌకర్యంగా ఉంటుందని తల్లిదండ్రుల అభిప్రాయపడుతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అసంపూర్తిగా ఉన్న ప్రహరీల పూర్తి కి ప్రతిభను పంపి త్వరగా పనులు మొదలయ్యాలా చూడాలని తల్లిదండ్రులు కోరుచున్నారు.

# 5,000 బైకులతో మెగా విజయోత్సవ ర్యాలీ

**రాక్షస పాలనకు చరమగీతం...సుపరిపాలనకు జయహో...రాజానగరంలో జనసేన ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం**

**తూర్పుగోదావరి /రాజానగరం జూన్ 05 సూర్య న్యూస్:** ఏపీపై తుగ్లక్ పాలన పీడ తొలగిపోయి ఏడాది పూర్తి అయిన



సందర్భంగా, ఎన్డీఏ ప్రభుత్వం విజయోత్సవాలు రాజానగరం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో 5,000 బైక్లతో ఏర్పాటు చేసిన మెగా బైక్ ర్యాలీ ఈ ఉత్సవానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. జనసేన పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి వరకు నడిచి వచ్చింది. ర్యాలీకి అనూహ్య స్పందన లభించింది. వేలాది మంది జనసైనికులు, ఎన్డీఏ కార్యకర్తలు,అభిమానులు తమ బైకులతో భారీ ఎత్తున పాల్గొన్నారు. మార్గమధ్యంలో ఉత్సాహభరిత నినాదాలతో వాతావరణాన్ని ఉద్రూతలూగించారు. నరకాసుర, తుగ్లక్ దిష్టిబొమ్మల దహనం బూరుగుపూడి గేటు వద్దకు చేరిన అనంతరం,రాక్షస పాలనకు ప్రతీకగా ఏర్పాటు చేసిన నరకాసురుడు, తుగ్లక్ దిష్టిబొమ్మలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అగ్నికి ఆర్పించారు. ఇది ప్రజా ఆవేదనకు





ప్రతీకగా, గత ప్రభుత్వ తీరుపై తీవ్ర వ్యతిరేకతకు చిహ్నంగా మారింది. స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు అనంతరం కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి గుడి మెట్ల వద్ద దీపారాధన నిర్వహించి, భారీ బాణసంచా కాలుస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. రాష్ట్రానికి మంచి జరగాలని, ప్రజల శాంతి, అభివృద్ధికి ఎన్డీఏ పాలన



అండగా నిలవాలని ప్రార్థించారు. రాష్ట్రానికి మహర్దశ ప్రారంభమైన రోజు ఇది ఎమ్మెల్యే బత్తుల ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ 'ఏపీపై కమ్ముకున్న తుగ్లక్ పాలన పతనమైన రోజు ఇది. ఇది ప్రజల బలంతో సాధించిన విజయోత్సవం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల పరిరక్షణకు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తోంది. నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రానికి వెలుగొచ్చింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు, యువజనసేన సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రతి చెక్కునకు ఈ విజయోత్సవ ప్రతిధ్వనిస్తూ, రాజానగరం జయధ్వజాన్ని ఎగురవేసిన రోజు గా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

సూర్య

శుక్రవారం 06 జూన్, 2025

## ప్రతి మనిషికి జీవితములో...
# యోగ ఆవశ్యకత చాలా ఉన్నది :డిపో మేనేజర్

**కొవ్వూరు జూన్ 05 సూర్య న్యూస్ :** 21నా10 వ ఇంటెర్నెషనల్ యోగ దినోత్సవానికి ఆంధ్ర ప్రదేశ్ వేదిక కానుంది మే 21 నుంచి జూన్ 21 వరకు యోగ ఆంధ్ర





కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరిం చారు. ఈ కార్యకమములో బాగం గా జిల్లా ప్రజా రవాణా అధికారి వై సత్యన్నారా యణ మూర్తి కొవ్వూరు డిపో కు విచ్చేసి యోగా దే ను నిర్వహించినారు ఆర్టిసి ఉద్యోగులు అందరికి యోగా యొక్క విశిష్టత ను తెలిపారు ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాల సాధన కోసం యోగ ను మన జీవతం లో ఒక భాగం చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అని తెలియచెప్పారు కొవ్వూరు డిపో మేనేజర్ యోగ గురించి వివరిస్తూ ప్రతి మనిషికి జీవితములో యోగ ఆవశ్యకత చాలా ఉన్నది యోగా అనేది 5000 సంవత్సరాల నుండి భారతదేశం లో జ్ఞానము యొక్క అంతర్భాగమని చాలామంది యోగా అంటే శారీరక వ్యాయామము శ్వాస ప్రక్రియ అని మాత్రమే అనుకుంటారు కానీ నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధా శక్తి మరియు ఆత్మ శక్తుల కలయికే యోగ అని వివరించారు.యోగాసనాలు ఎలా వెయ్యాలో సిబ్బందికి నేర్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా తూర్పు గోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి,వై సత్యన్నారాయణ మూర్తి ఆద్వర్యములో 20 మొక్కలు నాటడం జరిగిందని ఈ కార్యక్రమములో డిపో సూపర్వైసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని కొవ్వూరు డిపో మేనేజర్ తెలిపారు.

## మొక్కలను నాటి పర్యావరణాన్ని
# కాపాడుకుందాం

### పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిదీ

**హొళగుంద జూన్ 05 సూర్య న్యూస్:** మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో తెదేపా కూటమి నాయకులు ముల్లా నబి రసూల్






తదితరులు గ్రామంలో మొక్కలను నాటారు. గురువారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, సచివాలయము ఆసుపత్రి ఆవరణలోనూ మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర మొత్తం మీద కోటి మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారని ఇందులో భాగంగానే తమ గ్రామంలో కూడా గ్లోబల్ వార్మింగ్ తో పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా మొక్కలను నాటి పర్యావరణం కలుషితం కాకుండా ప్రభుత్వమే ఇలాంటి చర్యలు చేపట్టిందని అన్నారు అలాగే ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఒక్కొక్కరు ఒక మొక్కను నాటి సమాజానికి మరియు రాబోయే తరాలకు ఆహ్లాదకరమైన గాలి నీరు ప్రకృతిని అందించాలని పిలుపునిచ్చారు. అలాగే మొక్కలు నాటడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలిపారు.పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అంటూ నినాదాలు చేసి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా కూటమి నాయకులు జనసేన యూత్ నాయకులు పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ అనిల్ స్వామి, బ్రహ్మీ, తెదేపా ముల్ల ఘని సాబ్,ఫీల్డ్ అసిస్టెంట్ రంజాన్, ఎస్ రంజాన్, ఎస్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో హెూం సెక్రటరీని కలిసిన
# ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

### పోలీస్ శాఖ సమస్యల పరిష్కారానికి విపత్తు నిధుల మంజూరు పై వినతులు

**తూర్పుగోదావరి /రాజానగరం జూన్ 05సూర్య న్యూస్:** ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గురువారం అమరావతిలో హెూం డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ ను





మర్యా దపూర్వకంగా కలి శారు. రాజానగరం నియోజకవర్గంలో పోలీస్ శాఖ ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్ద ఈ విషయమై ఫైల్ సమర్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ ఫైల్ మంజూరు దశలో ఉందని, త్వరితగతిన ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని హెూం సెక్రటరీని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ముఖ్యంగా పురుషోత్తపట్నం నుండి బొబ్బిల్లంక వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి విపత్తు నిర్వహణ నిధుల మంజూరు అవసరమని విజ్ఞప్తి చేశారు. అలాగే, నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లకు తగిన వాహనాలు లేకున్నా, అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ క్రమంలో కొత్త వాహనాలను మంజూరు చేయాలని కోరారు.అంతేకాక, కోరుకొండ, సీతానగరం మండలాల్లో కొత్త పోలీస్ స్టేషన్ భవనాలు నిర్మించాలని, కోరుకొండ సీఐ కార్యాలయం మరియు నార్త్ జోన్ డీఎస్పీ కార్యాలయానికి కొత్త భవనాలు అవసరమని ఆయన సూచించారు.పోలీసు శాఖ కార్యాచరణ మరింత సమర్థవంతంగా సాగేందుకు తగిన మౌలిక సదుపాయాల కల్పన అత్యవసరమని ఎమ్మెల్యే బలరామకృష్ణ అభిప్రాయపడ్డారు.

# చెట్లను నాటండి ఆరోగ్యంగా జీవించండి

### బంటనహాళ్ సర్పంచ్ సుశీలమ్మ

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 05 సూర్య న్యూస్ :** చెట్లను నాటండి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించండి బంటనహల్ సర్పంచ్ సుశీలమ్మ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ జాతీయ పర్యావరణ వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉపాధి కూలీలు అధికారులతో కలిసి చెట్లను నాటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తనయుడు సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి బాటన పడ్డాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి ఉపాధి పనితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉపాధిలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు





కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. మున్ముందుకు కూటమి ప్రభుత్వము ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని దీనిలో ఎటువంటి సందేహం లేదన్నారు. అనంతరం చెట్లను నాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి అధికారులు, ఉపాధి కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి

### ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ జూన్ 05 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతి రావ్ పులే భవన్,సంత్ సేవాలాల్ భవన్,అంబేద్కర్ భవన్





పరిసరాలలో మొక్కలు నాటిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం వలన పర్యావరణం పూర్తిగా కాలుష్యంగా మారిపోతుంది. కావున పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో తమ పరిసరాల్లో వీలైనన్ని మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

## జోడాల దంపతుల జీవితం
# ప్రజా సేవకు అంకితం

**తాళ్ళపూడి జూన్ 05 సూర్య న్యూస్ :** తమ ఇంట్లో జరిగే ప్రతీ శుభ కార్యక్రమం ఏదైనా అనాథ ఆశ్రమం, వృద్ధాశ్రమం మరియు వికలాంగుల ఆశ్రమం మరియు హాస్టల్



విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆ కుటుంబానికి అలవాటు. తమ సేవా కార్యక్రమాలతో తమ కంటూ గుర్తింపు తెచ్చు కున్న కుటుంబమే జోడాల వెంకట్ మరియు రమాదేవి దంపతులు తహసీల్దార్ కార్యాలయం లో ఏ.ఎస్. ఓ గా చేస్తున్న వెంకట్ పెద్దేవం హై స్కూల్ లో గణితం టీచర్ గా పని చేస్తున్న రమాదేవి ఇద్దరూ 2011 నుండి తమ ఇంట్లో జరిగే ప్రతీ శుభ కార్యాన్ని వివిధ ఆశ్రమాలలో జరుపుకుంటూ సేవాసంస్థలకు వెన్నుదన్ను గా నిలుస్తున్నారు. తమ పెళ్లి రోజును రాజమండ్రి లోని రూతు వృద్ధాశ్రమం లోనూ మరియు గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ లోని వృద్ధులకు ఆహారం మరియు తినుబండారాలను అందించి వారి మధ్య జరుపుకున్నారు. గతం లో వారిరువురి పిల్లల పుట్టిన రోజులను మదర్ థెరిస్సా అనాద శరణాలయం లో మరియు శాంతి వృద్ధాశ్రమం లో జరిపి ఉన్నారు. వృద్ధాశ్రమాల యాజమాన్యం జోడాల దంపతులను జ్ఞాపిక తో సన్మానించారు. చిడిపి దేవోక్తి సోషల్ సర్వీసు అధ్యక్షులు అబెద్నగో జోడాల దంపతుల జీవితం సమాజ సేవకే అంకితం అనే ఫ్రేమ్ తయారు చేయించి అందించారు. జోడాల దంపతులు మాట్లాడుతూ మా సేవలు అన్ని పేద జనానికి అని వారు సంతోషంగా ఉండటమే మాకు ఆనందం అని అన్నారు. ఇవ్వడం లో ఉన్న ఆనందం వెల కట్టలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు వరలక్ష్మి, రూతు నిర్వాహకులు, మాస్టర్ పునీత్ పవన్ జోడాల, అంజన్ రుచీర్ జోడాల, సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**పాణ్యం జూన్ 05 సూర్య న్యూస్:** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇందుకోసం విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని డిపిఓ శివారెడ్డి,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.





ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పాణ్యం మండల కేంద్రంలోని గోరుకొల్లు రోడ్డు మరియు సచివాలయల ఆవరణంలో వెయ్యి ముక్కలకు పైగా నాటారు. అనంతరం డిపిఓ శివారెడ్డి,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవాళి మనుగడ సాధ్యమన్నారు. పిల్లలు,మహిళలు, వృద్ధులు ప్రతి ఒక్కరూ వారి జన్మదినం సందర్భంగా ఒక మొక్కను నాటి వాటి బాధ్యతను తీసుకొని పెంచటం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో ఆనందరావు,సర్పంచ్ పల్లవి, ఎంపీటీసీ రంగా రమేష్,గుజ్జల సుబ్బయ్య,రమణమూర్తి, ప్రభాకర్,ఖాదర్ బాషా,ఉపాధి హామీ పథకం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృక్షాలు నాటండి-పర్యావణాన్ని కాపాడండి

### ప్లాస్టిక్ వాడకాన్ని నియత్రిద్దాం- కాలుష్యాన్ని అరికడదాం :శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్

**చింతలపూడి జూన్ 05 సూర్య న్యూస్:** పట్టణం లో జూనియర్ కాలేజీ గ్రౌండ్స్ లో వనం -మనం కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన వనమహెూత్సవం కార్యక్రమం లో పాల్గొని మొక్కలు నాటిన శాసన సభ్యు లు సొంగా రోషన్ కుమార్ శాసన సభ్యులతో



పాటు నగర పంచాయతీ కమిషనర్, ఏ. రాం బాబు పట్టణ కూటమి నాయకులు పట్టణ అధ్యక్షులు తాటి అప్పారావు, బోడ అనీష్, సొంగ ఏసు పాదం,నత్త రవి,చీదరాల మధుబాబు,జైపాల్,సత్తిబాబు,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు

**చింతలపూడి మే05 సూర్య న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ మధు బాబు అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చింతలపూడి కోర్టు ఆవరణలో జూనియర్




సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు మొక్కలు నాటారు పర్యావరణ కాలుష్యం జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. మన ఇంటిలోని వ్యర్థాలను పొడి తడిగా విభజించి పునరుత్పత్తి చేయడం ద్వారా పెరట్లో మొక్కలకు ఎరువుగా ఉపయోగపడుతుంది. ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం ద్వారా పర్యావరణం కలుషితం కాకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. మాణిక్యాలరావు, కోర్టు సూపర్డెంట్ పి జి నాయుడు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పి ఎల్ వి అక్బర్ ఆలీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల కార్యాలయాలకు కరెంటు కష్టాలు

### కరెంట్ కోతలతో పనులు జరగక అధికారులు అవస్థలు







**నందవరం జూన్ 05 సూర్య న్యూస్ :** మండల కార్యాలయాలకు కరెంట్ కష్టాల వల్ల సమయానికి పనులు జరగక అవస్థలు పడుతున్నామంటూ అధికారులు, కార్యాలయాల సిబ్బంది. ప్రజలు వాపోతున్నారు. వివరాల్లోకెళ్తే నందవరం మండల కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ ర్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఉపాధి కార్యాలయం,వ్యవసాయ శాఖ కార్యాలయం, వెలుగు కార్యాలయం, పొదుపు బ్యాంకుతో పాటు పశుపశుసంవర్గకశాఖ ఆసుపత్రి ఉన్నాయి. కానీ నిత్యం కరెంట్ కోతలతో సమయానికి ఏ పనులు జరగరపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ ఉంటేనే ఏ ఆన్లైన్లో కంప్యూటర్ పనిచేయాలన్నా, వీడియో కాన్ఫరెన్స్ జరగాలన్న, జిరాక్స్ లు తీసుకోవాలన్న కరెంట్ ఉండాల్సిందే కానీ ముఖ్యమైన వీడియో కాన్ఫరెన్సు కూడా కరెంటు కోడతో మండల కార్యాలయాల్లో జరపలేక అధికారులు ఎమ్మిగనూరు కు పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మండల పరిషత్ కార్యాలయంలో జనరేటర్ వున్న కొన్ని సంవత్సరాలుగా పనిచేయక నిరూపయోగంలో లేదు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు, విద్యుత్ శాఖ వారు మండల కార్యాలయాలపై దృష్టి పెట్టి నిరంతరం విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైన ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పులివెందుల ఆర్డీఓ ఆఫీసు ప్రాంగణంలో

# వన మహోత్సవం

**పులివెందుల టౌన్ జూన్ 05 సూర్య న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పులివెందుల ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో మొక్కల నాటింపు



కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఆర్డీఓ ఆఫీస్ ఏవో వినోద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర సంస్కృత శాఖ కన్వీనర్ భానుప్రకాశ్, పులివెందుల బీజేపీ అధ్యక్షులు వై.నవీన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానికి సంరక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, కిసాన్ మోర్చా ఉపేంద్ర రెడ్డి, తిరుపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా

# పర్యావరణ దినోత్సవం

**గోరంట్ల జూన్ 05 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలల్లో గురువారం పర్యావరణ




దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్స్ భక్తవత్సలం విజయలక్ష్మి మరియు ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఆజాద్, బాల మోహన్ ల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల చే కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. చెట్లు లేనిదే మానవుని మనుగడ సాధ్యం కాదని కనుక విరివిగా చెట్లను నాటడమే కాక వాటిని సంరక్షణ చేయాలని అలాగే ఉన్న చెట్లను నరకకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు అరవింద్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### ల్యాబ్ టెక్నీషియన్ కుటుంబానికి

# డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి పరామర్శ

**పులివెందుల టౌన్ జూన్ 05 సూర్య న్యూస్ :** పట్టణం లోని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాలలో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ కుటుంబాన్ని



పరామర్శించిన రామతులసమ్మ ఆసుపత్రి ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ రవీంద్ర నాథ్ రెడ్డి . ఈ మధ్య కాలంలో సురేష్ కుమార్తె చిన్నారి నేసే మౌనిక ఆకస్మిక మరణం చెందడం ఆమె నేత్రాలు దానం చేయడం జరిగింది. చిన్నారి మృతి పట్ల డాక్టర్ రవీంద్ర నాథ్ రెడ్డి సంతాపం తెలిపి సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం గా ఉండాలని ఓదార్చారు. ఇలాంటి పుట్టెడు దుఃఖం లోనూ మరణించిన వెంటనే స్పందించి నేత్రదానం చేయడం అభినందనీయం అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యాశాల ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు పాల్గొన్నారు.

### మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని

# కాపాడుకుందాం...రాయలసీమ శకుంతల

**కర్నూలు జూన్05సూర్య న్యూస్:** చెట్లను నరకడం వలన కాలుష్యం పెరిగిపోయి మనుగడే ప్రశ్నర్థకంగా మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర



కార్యదర్శి,రాయలసీమ మహిళా సంఘ్ అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల అన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అశోక్ నగర్ లోని పట్టణ మహిళా నిరాశ్రయ వసతి గృహం నందు రాయలసీమ శకుంతల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదం తో మొక్కలు నాటాలని ఆమె పిలుపునిచ్చారు. చెట్లు కొట్టివేయడం అడవులను నరకడం వలన పకృతి సహజ సిద్దమైన గాలిని పీల్చలేకపోతున్నమన్నారు. ప్రస్తుతం కరోనా పరిస్థితుల్లో ఆక్సీజన్ దొరకక అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని. చెట్ల నుండి వచ్చే ప్రాణావాయువు లాంటి ఆక్సీజన్ కోల్పోతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కృతిమ ఆక్సీజన్ పైన ఆధారపడుతున్నామన్నారు. ఇళ్ల దగ్గర, చుట్టుప్రక్కల ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఆ మొక్కలు పెద్దవిగా అయ్యే వరకు కాపాడుకోవాలన్నారు. మొక్కలు నాటిన వారిలో వసతి గృహం లోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తకోటలో ప్రపంచ...

# పర్యావరణ దినోత్సవ వేడుకలు

**సి.బెలగల్ జూన్ 05 సూర్య న్యూస్ :** మండలంలోని కొత్తకోట గ్రామంలో నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు





బోయ హరికృష్ణ, పంచాయతీ సెక్రెటరీ సైఫుల్ల బేగ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. పంచాయతి సెక్రటరీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్ల మేరకు కోటి మొక్కలు నాటే ఈ కార్యక్రమంలో మేము కూడా భాగస్వాములమైనందుకు ఎంతో ఆనందంగా ఉందని, కొత్తకోట గ్రామపంచాయతీ పరిధిలో దాదాపుగా 250 మొక్కలు ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, గ్రామ సచివాలయాల పరిధిలో మొక్కలు నాటామని తెలిపారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు బోయ హరికృష్ణ, గ్రామ సర్పంచ్ బెల్లం శ్రీనివాసులు, పంచాయతి సెక్రటరీ సైఫుల్ల బేగ్, టెక్నికల్ అసిస్టెంట్ మురళీమోహన్, సీనియర్ మేట్ యశోద, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం అక్రమార్కులపై రౌడీ షీట్ కాదు పీడీ యాక్ట్ ఓపెన్ చేయాలి

### ఏ రేషన్ షాపు నుండి లోడ్ అయితే ఆ రేషన్ షాప్ డీలర్ షిప్ కూడా తొలగించాలి

**ఎన్టీఆర్ బ్యూరో 05సూర్య న్యూస్ :** జిల్లా లోని తిరువూరు ఆంధ్ర రాష్ట్రంలో గత ప్రభుత్వం ఎం డి యు వాహనాల్లో ప్రజలకు రైసు అందించే నేపథ్యంలో ప్రజలకు చేరవలసిన బియ్యాన్ని కొందరు ఎం డి యు వాహన ఆపరేటర్ దారులు రేషన్ మాఫియాతో కుమ్మక్కై రేషన్ మాఫియా కోవార్టుగా మారి పేద ప్రజల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అలా జరగకూడదని పేదవారికి కేటాయించిన బియ్యం పేదవారికి అందాలనే ఆలోచనతో ఎండియు వాహనాలను రద్దుచేసి ఆ స్థానంలో ప్రతి గ్రామంలో చౌకధర్ల రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో జూన్ 1.వ తేదీ నుండి 3 తేదీలోపే రాష్ట్రంలో జిల్లాలలో పలుచోట్ల రేషన్ షాపుల నుండే డైరెక్టుగా విచ్చలవిడిగా లోడ్లు ఎత్తుకొని వెళ్లుతున్న సందర్భంలో వైజాగ్ – కోనసీమ జిల్లా అవనిగడ్డ ఏరియాలో రేషన్ బియ్యం తరలింపును అడ్డుకున్న పోలీస్ అధికారులు అదేవిధంగా గతంలో కూడా తిరువూరు నియోజవర్గం నుండి ఈ రేషన్




మాఫియాను ఒక జర్నలిస్టుగా అడ్డుకున్న సందర్భాల్లో గతంలో ఉన్న కలెక్టర్ ఢిల్లీ రావు వారిని కూడా రౌడీ షీటర్ కాదు పీడీ యాక్ట్ ఓపెన్ చేయాలని జర్నలిస్ట్ గా అడిగిన సందర్భాలు ఉన్నాయి అదేవిధంగా ఈ కూటమి ప్రభుత్వం ఈ రేషన్ బియ్యం అక్రమ తరలింపులు ఆగాలంటే రౌడీషీట్తో ఆగవని ఈ ప్రభుత్వం ఈ దొడ్డు బియ్యాన్ని మార్చి పేద ప్రజలకు తినే విధంగా ప్రక్క తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న సన్నబియ్యాన్ని ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఇస్తేనే అక్రమ బియ్యానికి చోటు ఉండదని లేదంటే ఈ అక్రమ రేషన్ మాఫియాకు ఆ సమయంలో స్పాట్లో ఎవరైతే దొరికారో వారి స్టేట్మెంట్ ద్వారా ఈ రైసు పలాని వారివి అని వారు తెలిపితే వారిపై పీడీ యాక్ట్ ఓపెన్ చేయాలి అదే విధముగా ఏ రేషన్ షాపు నుండి అయితే లోడ్ పెడుతుందో ఆ రేషన్ డీలర్ ని కూడా సస్పెండ్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలా చేస్తేనే ఈ అక్రమ రేషన్ కు అడ్డుకట్టపడుతుందని పలువురు భావిస్తున్నారు.

### శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీ నందు

# ఘనంగా పర్యావరణ దినోత్సవం

**పాణ్యం జూన్ 05 సూర్య న్యూస్:** శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీ నందు గురువారం పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్



మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని,ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కాలుష్య నివారణ కోసం మనం తీసుకోవాల్సిన చర్యలపై వారుమాట్లా డారు. టిపిఓ విద్యార్థులలో పర్యావరణ పట్ల అవగాహన పెంచేందుకు తరచూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాల పరిసరాల్లో శుభ్రత పనులు చేపట్టి,మొక్కలు నాటే కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టిపిఓ హరి,అధ్యాపకులు పాల్గొన్నారు.

### పర్యావరణ రక్షణకు అందరూ

# మొక్కలు పెంచాలి

**జగ్గయ్యపేట జూన్ 05 సూర్య న్యూస్** ప్రకృతిని కాపాడడం మన అందరి బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చిల్డ్రన్ పార్క్‌లో ఏర్పాటు చేసిన వనమహోత్సవం – 2025 కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతిని రక్షించడం మన అందరి బాధ్యత అన్నారు. వృక్షాలు మన జీవితానికి ఎంత అవసరమో




వివరించడంతో పాటు, భవిష్యత్ తరాల కోసం పచ్చదనం పెంచాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. అలాగే ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పిస్తూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కి విముక్తి చెబుదాం అన్నారు. ప్రజలందరూ సహకరిస్తేనే ప్రకృతి పరిరక్షణ సాధ్యమవుతుందని, జగ్గయ్యపేటను ఒక పచ్చని పట్టణంగా తీర్చిదిద్దుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర, వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, కాటగాని నరసింహారావు, పూసల పుల్లారావు, గోగుల సీతారాములు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇసుక ర్యాంపులను ఆకస్మిక తనిఖీ చేసిన...

# ఆర్డీవో సుస్మిత రాణి

కొవ్వూరు/తాళ్ళపూడి జూన్ 05 సూర్య న్యూస్ : నియోజకవర్గం లోని తాళ్లపూడి మండలం తాడిపూడి ఇసుక ర్యాంపులను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో రాణి సుస్మిత ఈ సందర్భంగా యువ ప్రెస్ టీం తో ఆమె మాట్లాడుతూ



ఓపెన్ ఇసుక ర్యాంప్ నందు అక్రమ ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు ఓపెన్ రీచ్లకు అనుమతులు ముగిసాయని అన్నారు బోట్ మెన్ సొసైటీ యాంపు నిర్వాహకులు కేవలం పడవల మీద కార్మికులు తెచ్చిన ఇసుకను మాత్రమే తరలించాలని ఎటువంటి యంత్రాలు వాడిన యంత్రాలతో పాటు ర్యాంపు ను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఓపెన్ రీచ్ ల అనుమతులు ముగియడంతో నదీ గర్భంలోకి వెళ్లే దారులను మూసివేయడం జరుగుతుందని అన్నారు అలాగే ఓపెన్ ర్యాంపుల వద్ద లారీలు ఉండ కూడదని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు ముఖ్యంగా విధి నిర్వహణలో ఉన్న విలేకరుల పై గాని సమీప గ్రామ ప్రజలను గాని ర్యాంపు నిర్వాహకులు దురుసుగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు కొసమెరుపు అధికారల తనిఖీల వలనో మరి ఏ కారణం చేతనో దూర ప్రాంతాల నుండి వచ్చిన లారీలు ప్రక్కిలంక సబ్స్టేషన్ దగ్గర నుండి గజ్జరం చింతల వరకు రోడ్డుకిరువైపుల ఇసుక కోసం ఎదురుచూపులు చూస్తున్నాయి. అధికారుల కంటపడకుండా ర్యాంపు నిర్వాహకులు లేకపోవడం విశేషం ఇసుక ర్యాంపులలో అవకతవకలు జరిగితే ఏపీ సాండ్ అండ్ మైన్స్ అధికారులకు సీజ్ చేసే అవకాశం ఉందన్నారు.

# వేదవతి బ్రిడ్జిపై మరమ్మత్తులు చేపట్టాలి

- ఎస్‌డిపిఐ డిమాండ్

**హొళగుంద జూన్ 05 సూర్య న్యూస్:** మండలంలోని మార్లమడికి గ్రామం లోని వేదవతి నదిపై బ్రిడ్జిని వెంటనే మరమ్మతులు చేపట్టాలని మండల ఎస్ డి పి ఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం






వారు వేదవతి బ్రిడ్జి ని పరిశీలించారు. అనంతరం ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు కె.సలాం మరియు ఆలూరు అసెంబ్లీ కార్యదర్శి ఎం.హఫీజ్ లు మాట్లాడుతూ ఆంధ్ర మరియు కర్ణాటక సరిహద్దులో ఉన్న వేదవతి బ్రిడ్జ్ పూర్తిగా గుంతల మయంగా మారిందని దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగి 2 శతాబ్దాల క్రిందట జరిగిందని అప్పటినుంచి ఇప్పటిదాకా ఈ బ్రిడ్జ్ కు ఎలాంటి మరమ్మతులు జరుగలేదన్నారు. కావున బ్రిడ్జిపై గుంతలు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. నిత్యం ఈ బ్రిడ్జి పై నుండి ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతాల ప్రజలు అటు ఆదోనికి ఇటు బళ్ళారి కి ఈ బ్రిడ్జిపై ఎక్కువగా రాకపోకలు చేస్తుంటారని అంతేకాకుండా చిన్నపాటి వర్షం వచ్చినా కూడా గుంతలలో నీళ్లు నిలబడి రోడ్డు సరిగా కనబడకుండా పోవడంతో ఎంతోమంది వాహనదారులు ఇక్కడ ప్రమాదాలకు సైతం గురయ్యారని వారు ఎద్దేవ చేశారు. కావున ప్రస్తుతం బ్రిడ్జి సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నాయకులు ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ కార్యదర్శి ఎం హఫీజ్ అసెంబ్లీ సభ్యులు హారూన్, మై ఫూజ్,కె. భాష తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో దేన్నైనా సాధించవచ్చు


### నాణ్యమైన విద్య అందించటమే లక్ష్యంగా ఆలూరులో బిజెఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభం

**ఆలూరు (రూరల్)జూన్ 05 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పట్టణంలో ఆలూరు ముద్దుబిడ్డ మాజీ కమిషనర్ పత్తిపాటి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు నేతృత్వంలో బిజేఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభిస్తున్నట్లు ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన పట్టణంలోని పీజేఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజర య్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం తనవంతుగా నాణ్యమైన విద్యను అందించటం కోసం పట్టణంలో బీజేఆర్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలను ఈ విద్యా సంవత్సరంలో నుండి ప్రారంభిస్తున్నామన్నారు.

**అమ్మ హాస్పిటల్ ను ప్రారంభించిన ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్...** ఆలూరు పట్టణంలో గురువారం నియోజకవర్గ ప్రజల కోసం అన్ని హంగులతో మరియు వివిధ వైద్య సదుపాయాలతో అత్యాధునికమైన నైపుణ్య డాక్టర్లతో వైద్యాన్ని అందించేందుకు పట్టణ నడిబొడ్డున అమ్మ హాస్పిటల్ను పచ్చర్వల్లి



రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు ఆలూరు టిడిపి ఇచార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. వేదమంత్రోచ్చారణల మధ్య ముందుగా ప్రత్యేక పూజలు జరిపి హాస్పిటల్ ను రిబ్బన్ తో కట్ చేసి హాస్పిటల్లోని ల్యాబ్ లను వారు సందర్శించారు. నియోజకవర్గ వెనుకబడిన ప్రాంతం కావడంతో వైద్యం కోసం తాము ఆదోని గుంటకల్ బళ్ళారి తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, కావున నియోజకవర్గ సమస్యలు తెలుసుకుని రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మ హాస్పిటల్ ఏర్పాటు చేయటం జరిగిందని



అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ఇక్కడ అన్ని వ్యాధులకు వైద్య సదుపాయాన్ని పొందవచ్చునని అన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఉమ్మి సలీం, వైకాపా నాయకులు తెర్నేకల్ సురేందర్ రెడ్డి, మరియు ఇతర నేతలు నాయకులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 06 జూన్, 2025

# గోవధ చట్టాన్ని కఠినంగా...
# అమలు చేయాలి..రాగేని రామాంజి

**శింగనమల జూన్ 05 సూర్య న్యూస్ :** గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని పుట్లూరు మండల బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రాగేనీ రామంజి యాదవ్



ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు గోవులను దేవతగా పూజిస్తారని తెలియజేశారు. హిందు వులు గృహ ప్రవేశం చేస్తే గోవులను ఇంటిలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు.గోపూజ సమస్త దేవతలు పూజించిన పుణ్యం వస్తుందన్నారు.గోవు పాలు పంచ పూజ కార్యక్రమాలకు ఉపయోగిస్తారని అలాంటి గోవులను వధించకుండా ప్రత్యేక చట్టం తీసుకరావాలని కోరారు. గోవధ నిషేధం చట్టానికి పకడ్బందీగా జరిగే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

# వానవోలులో వికసిత్ కృషి...
# సంకల్ప అభియాన్ కార్యక్రమం

**గోరంట్ల జూన్ 05 సూర్య న్యూస్:** మండల పరిధిలోని వానవోలు,వానవోలుతండా గ్రామాలలో గురువారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని వ్యవసాయ



అధికారులు నిర్వహించారు. ఈసంద ర్భంగా శాస్త్రవేత్తలు మంజునాథ్ ,మాధవి లు మాట్లాడుతూ వ్యవసాయం లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఎలా సాధించాలి అనే అంశంపై రైతులకు సూచనలు అందజేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో వేరుశనగకు ప్రత్యామ్నాయంగా కంది ,ఆముదం పంటలు వేసుకోవాలని ఆముదంలో ఐసిహెచ్ -5 రకము వర్షాధారంగా ఎకరాకు 5-6 క్వింటాల్ దిగుబడి ఇస్తుందని తెలియజేశారు. రసాయన ఎరువులకు బదులుగా జీవన ఎరువులను మరియు పచ్చి రొట్టె ఎరువులను,సేంద్రియ ఎరువులను పంటలకు వేయడం వల్ల నేల సారం పెరిగి మంచి దిగుబడులు రైతు పొందవచ్చు అని తెలిజేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా జీవమృతం ,ఘన జీవమృతం పంటలకు వేయడం ద్వారా పురుగుమందుల వాడకం తగ్గించవచ్చు అని సూచనలు తెలియచేసారు. పశువులకు వచ్చే వ్యాధులు వాటికి తీసుకోవాల్సిన వైద్య మెలకువలు మరియు దాన వాడకం , పశుగ్రాసం పేపకం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ,నాయకులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది ఏపీ సీ ఎన్ ఎఫ్ సబ్యులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన...
# మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర

**పామిడి జూన్ 05 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో కొండూరు రోడ్డులో గల కోగటం,ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించిన పామిడి మండలోని కట్టకిందపల్లి





టిడిపి నాయకుడు పెరమసాని ఈశ్వరయ్య కుమారుడు నాగరాజు,అలాగే వైసీపీ నాయకుడు నంద్యాల జిల్లా,ప్యాపిలి మండలం పోతుదొడ్డి కృష్ణమూర్తి కూతురు స్వర్ణలతల వివాహ వేడుకల్లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ అలాగే గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ పాల్గొని వధూవరులు నాగరాజు స్వర్ణలతలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీ మోహన్ రెడ్డి ,పెరమసాని.రామాంజనేయులు పుంజా కృష్ణారావు, ప్రభాకర్ చౌదరి గౌస్ ఫీరా,సంజీవ, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలుకుదొడ్డి గ్రామంలో
# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**సి. బెలగల్ జూన్ 05 సూర్య న్యూస్:** మండలంలోని పలుకుదొడ్డి గ్రామంలో అధికారుల ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రామంలో గల పాఠశాలలో



మొక్కలు నాటే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాప రాంభూపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీ మాట్లాడుతూ పలుకుదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో దాదాపుగా 80 మొక్కలు నాటామని. ఈ మొక్కలు నాటడం ద్వారా ప్రజలకు ఆరోగ్యానికి మంచిదని, అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నీ మొక్కలు నాటే కార్యక్రమంలో. గ్రామస్థాయి అధికారులు పంచాయతీ సెక్రటరీ సుంకన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ నిఖిల్ చక్రవర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగన్న, మూలింటి రాజు, గ్రామ ఉపసర్పంచ్ కురువ నాగమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ కెసి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం కాపాడుకోవడం...
# మనందరి బాధ్యత...ఏంపీడీఓ మమతాదేవి

**శింగనమల జూన్ 05 సూర్య న్యూస్ :** పర్యావరణం కాపాడుకోవడం మనందరి బాధ్యత అని నార్పల ఏంపీడీఓ మమతాదేవి తెలియజేశారు.నార్పల మండలంలోని నాయనపల్లి



గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటిసి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏంపీడీఓ మమతాదేవి ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు వివిధ రకాల చెట్ల విత్తనాలను,సీడ్ బాల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏంపీడీఓ మాట్లాడుతూ పొలాల గట్లపైన కొండల్లోనూ, మైదాన ప్రాంతాలలోనూ, అటవీ ప్రాంతాలలో వీటిని నాటడం వల్ల వర్షాలు కురిసిన సమయంలో విరివిగా చెట్లు పెరిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటిని సంరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రంగారెడ్డి,నాయనపల్లి సర్పంచ్ మల్లీశ్వరి,ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం







**శింగనమల జూన్ 05 సూర్య న్యూస్ :**

నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్,పంచాయితీ కార్యదర్శి లీలారాణి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ, ఉపాధిహామి సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి కర్తవ్యం అని పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి క్కరు కృషి చేయాలని కోరారు.మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు.ప్లాస్టిక్ కవర్లను,వస్తువులను నిషేధించి బయోడిగ్రేడబుల్ బ్యాగులు వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సి. వెంకటేష్,ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, మాసుల సూర్య ప్రకాష్,మాసూల చంద్ర, టి ఏ ప్రభాకర్ ఎంపీడీఓ కార్యాల సిబ్బంది అక్బర్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ యాదవ్ ,సురేష్ యాదవ్, ఐ టిడిపి ముని,బోయ నరేష్ ,ఉపాధి హామీ కూలీలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 11న వైఎస్ షర్మిలా రెడ్డి...
# కర్నూలు పర్యటన

**కర్నూలు జూన్ 05సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని



భాష తెలియజేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో షర్మిలమ్మ గారి పర్యటనలు ఉన్నాయని వాటిలో భాగంగా కర్నూలు జిల్లాలో ఈనెల 11వ తేదీన సాయంత్రం మూడు గంటలకు షర్మిలమ్మ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగే కార్యకర్తల సమావేశమునకు విచ్చేయుచున్నారని కనుక ఈ సమావేశమునకు కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని జిలాని భాష తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు , పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల,ఏ వెంకట సుజాత, ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుభాన్, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ కిషోర్, గోవిందు, శేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి
# పర్యావరణాన్ని రక్షించండి

### పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు :ఎంపీడీవో తేజోష్ణ

**పామిడి జూన్ 05 సూర్య న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పామిడి ఎంపీడీవో కార్యాలయం నందు ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలోనూ మెఖలు నాటే





కార్యక్రమం చేపట్టాలని గురువారం ఎంపీడీవో తేజష్ణ పలు అధికారు లతో ప్రతిజ్ఞ చేయించారు మండల పరిధిలో ఎద్దులపల్లి మరియు సొరాకాయల పేట గ్రామ లో పర్యటించి అక్కడ పంచాయతీ కార్యాల యం నందు మేక్కలు నాటే కార్యక్రమం చేపట్టాల న్నారు చెట్లు నాటడం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా మనిషి చేయలేని పని మొక్క చేస్తుందని అందుకోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి మొక్కలు నాటడం వలన మన గ్రామాలలో ఉన్న మూగజీవులకు మనకు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎద్దులపల్లి సర్పంచ్ వీర జై రాములు ఉపాధి హామీ సిబ్బంది స్థానిక పలు అధికారులు పాల్గొన్నారు.

# చెరువులో ఈతకు వెళ్లి...
# ముగ్గురు బాలురు మృతి

### తల్లడిల్లిన తల్లిదండ్రులు..శోకసంద్రంగా మారిన మోట్లపల్లి

**చౌడేపల్లి జూన్ 05 సూర్య న్యూస్:**



జిల్లా పలమనేరు నియోజకవర్గం వీ.కోట మండలం కృష్ణాపురం పంచాయతీ మోట్లపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు చెరువులో ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డారు.గురువారం మధ్యాహ్నం మోట్లపల్లి చెరువుకు నలుగురు పిల్లలు సరదాగా ఈతకు వెళ్లారు.ముగ్గురు బాలురు చెరువులో ఓ చోట గుంత లోతుగా ఉండటంతో అక్కడ ఈతకు వెళ్లి బయటకు రాలేకపోయారు.చెట్టు తీగలు సాయంతో ఓ బాలుడు వారిని కాపాడేందుకు ప్రయత్నించాడు. కుదరకపోవడంతో పరుగున గ్రామానికి వెళ్లి పెద్దలకు విషయం చెప్పాడు. హుటాహుటిన చెరువు వద్దకు వెళ్లిన గ్రామస్తులకు అప్పటికే బాలురు మునిగిపోయారు.చెరువులోకి దిగి మృతదేహాలను గాలించి బయటకు తీశారు ముగ్గురు బాలురు మృతి చెందారు.ఈ ఘటనలో కుషాల్, నిఖిల్, జగన్, బాలురు ముగ్గురు మృత్యువాత పడ్డారు.దేనితో మోట్లపల్లి గ్రామం శోకసంద్రంలో మునిగిపోయిందిముగ్గురు చిన్నారుల మృతితో తల్లితండ్రుల ఆర్తనాదాలు మిన్నంటాయి. వారిని ఓదార్చడం ఎవరితరం కాలేదు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం పలమనేరు తరలించారు.

# మొక్కలను నాటి పర్యావరణాన్ని
# కాపాడుకుందాం : కాలువ భారత్

### బేలోడు గ్రామంలో లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**రాయదుర్గం జూన్ 05 సూర్య న్యూస్** పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిదీ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని గుమ్మఘట్ట మండలంలోని బేలోడు



గ్రామంలో అంగన్వాడి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవం ణలో, కాలువ భారత్ మొక్కలు నాటారు.కాలువ భారత్ మాట్లా డుతూ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర మొత్తం మీద కోటి మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారని ఇందులో భాగంగానే తమ గ్రామంలో కూడా గ్లోబల్ వార్మింగ్ తో పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా మొక్కలను నాటి పర్యావరణం కలుషితం కాకుండా ప్రభుత్వమే ఇలాంటి చర్యలు చేపట్టిందని అన్నారు అలాగే ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఒక్కొక్కరు ఒక మొక్కను నాటి సమాజానికి మరియు రాబోయే తరాలకు ఆహ్లాదకరమైన గాలి నీరు ప్రకృతిని అందించాలని పిలుపునిచ్చారు. అలాగే మొక్కలు నాటడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలిపారు.పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అంటూ నినాదాలు చేసి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గిరి మల్లప్ప, క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న, వీరాపురం సర్పంచ్ నాగరాజు, పైదొడ్డి రాజు, బేలోడు సంజీవ, కార్యకర్తలు,ఉపాధి కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా అక్రమ తవ్వకాలు..!

### పట్టించుకోని పలు శాఖల అధికారులు..?

**పెదన జూన్ 05 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిమిత్తం అప్పులు చేస్తుంటే కనీసం ప్రభుత్వానికి చలానా రూపంలో చెందాల్సిన సొమ్మును కాజేస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ మండల పరిధిలోని జింజేరు, నందిగామ గ్రామాల్లో యదేచ్ఛగా పదుల సంఖ్య ఎకరాలు వ్యవసాయ భూమిని చేపల చెరువులుగా అక్రమంగా తవ్విస్తున్నారు ఇందుకు సంబంధిత శాఖ అధికారులకు లక్షలాది రూపాయల చేతులు మారినట్లుగా విశ్వసనీయ సమాచారం.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని జింజేరు బంటుమిల్లి మండలం ముంజలూరుకు సరిహద్దులోని ఎల్ పి నెంబర్ 352, 355, 357 నెంబర్లలో దాదాపు 10 ఎకరాలు 80 సెంట్లు, మిగిలిన సర్వే నెంబర్లలో 19 ఎకరాలకు పైగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చేపల చెరువులను తవ్వుతున్నట్లు తెలుస్తోంది. అలాగే నందిగామ గ్రామం నుంచి భీముని గుంట గ్రామానికి వెళ్లే రహదారిలో పదుల సంఖ్యలో చెరువులను తవ్వుతున్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం 2022 ఆగస్టు 31వ తేదీన సడయాక్ట్ అనుమతులు అమలులోకి తీసుకొచ్చింది. నిబంధనల ప్రకారం చెరువులను




తవ్వుకోవాలంటే రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, డ్రైనేజీ, మత్స్యశాఖ అధికారుల వద్ద నుంచి అనుమతులు పొందాలి. సంబంధిత శాఖ అధికారులు అనుకూలంగా ఉందని ధ్రువీకరించిన తర్వాత ఒక్క ఎకరానికి వెయ్యి రూపాయలు చొప్పున ప్రభుత్వానికి చలానా రూపంలో జమ చేయాల్సి ఉంది. అంతేకాకుండా నిబంధన ప్రకారం దరఖాస్తు చేసుకున్న 45 రోజులకు ఈ ధ్రువీకరణ పత్రం సంబంధిత రైతుకు అంద చేస్తారు. వీరిలో ఏ ఒక్క శాఖ అధికారి నో అబ్జెక్షన్ లెటర్ ఇస్తే తవ్వకాలు చేయకూడదు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సడయాక్ట్ ను ఎలాంటి సమీకరణ చేయలేదు అంటే గత ప్రభుత్వం విధివిధానాలు అమలులో ఉన్నాయి. దీనివలన కేవలం ప్రస్తుతం పెడన మండలంలోని 40ఎకరాల వరకు చెరువులతో తవ్వుతున్నారు. అంటే ప్రభుత్వ రికార్డుల ధరల ప్రకారం 40,000 రూపాయలను గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా చెన్నూరు, కమలాపురం, చేవేంద్ర గ్రామాల్లో కూడా ఎలాంటి అనుమతులు లేకుండానే చెరువులను తవ్వుతున్నారని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత శాఖ అధికారులు పర్యవేక్షించి నిబంధనలు విరుద్ధంగా తవ్వుతున్న చెరువులపై కొరడా ఝులిపిస్తారో లేక నిమ్మకుండుపోతారో అన్నది వేచి చూడాల్సిందే.ఈ విషయంపై ఇంచార్జ్ ఆర్ ఐ ఈడే విజయలక్ష్మిని వివరణ కోరగా జింజేరు, నందిగామ గ్రామాల్లో తవ్వుతున్న చెరువులకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఈ విషయం తన దృష్టికి రాలేదని వివరణ ఇచ్చారు.

# నెట్టెంకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



**జగ్గయ్యపేట జూన్05 సూర్య న్యూస్** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మాజీ మంత్రి,ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ,కృష్ణ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ గా గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, జిల్లా మైనారిటీ నాయకులు షేక్ సత్తార్ ,మాజీ కౌన్సిలర్ ప్రసాద్, మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కఠారి హరిబాబు,జనసేన నాయకులు ఆవాల భవానీ ప్రసాద్ ,మేడూరి వెంకటాద్రి(బబ్లు),,న్యాయవాది గుంటక లక్ష్మీ నారాయణ, గుడ్ల రామారావు,,పీపి ప్రసాద్, షేక్ దావూద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10 నుంచి కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కి ఉచిత కోచింగ్



**ప్రొద్దుటూరు జూన్ 05 సూర్య న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎపి హైకోర్టు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్.ఎస్.సి సెలక్షన్ పోస్ట్స్, ఆర్.ఆర్.బి గ్రూప్ డి, ఎన్.టి.పి.సి ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ ని జూన్ 10 వ తేదీ నుంచి ఇవ్వనున్నట్లు జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జెవివి ప్రధాన కార్యదర్శి సునీత తెలిపారు.ఈ సందర్భంగా వారు జెవివి ఆఫీసు నందు పోస్టర్ రిలీజ్ చేశారు.కోచింగ్ కి రాదలచిన వారు 9705333305 ఫోన్ చేసి పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు. అనుభవజ్ఞులైన టీచింగ్ ఫ్యాకల్టీతో కోచింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జెవివి ఉపాధ్యక్షులు వేంపల్లి రాజశేఖర్, అనంతకృష్ణ, అంజిరెడ్డి, గాయత్రి, హరికేశవ్, భువన్, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

## కరోనాపై అప్రమత్తంగా ఉండండి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం తొలి కేసు నమోదు కావడంతో అంతటా అప్రమత్తం**



**అనంతపురం బ్యూరో జూన్ 05 సూర్య న్యూస్ :** అనంతపురం నగరంలో తొలి కరోనా కేసు నమోదు కావడంతో వైద్య, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తొలి కేసు నమోదైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామితో ఫోన్ లో మాట్లాడారు. కరోనాపై నగరంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం ఉండకూడదని.. డ్రైన్లు శుభ్రంగా ఉండాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శానిటరీ సిబ్బంది కాలనీల్లో పర్యటించాలన్నారు. కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. అలాగే డీఎంహెచ్ఓ, సూపరింటెండెంట్ లు కరోనాపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా బాధితురాలి కాంటాక్టులను గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ముందుగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కరోనా వార్డులు, అందులో అన్ని సౌకర్యాలు, మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఏవైనా అవసరం అయితే వెంటనే ఇండెంట్ పెట్టాలని.. తాను కూడా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, మంత్రితో మాట్లాడుతానన్నారు. ప్రజలు కరోనా విషయంలో ఆందోళన చెందవద్దని అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత: తెదేపా సీనియర్ నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున**





**దేవనకొండ జూన్ 05సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో హై స్కూల్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెదేపా సీనియర్ నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు.అలాగే ప్రతి పౌరుడు బాధ్యతగా ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మొక్కలు లేకపోతే జీవరాసుల మనుగడకే కష్టంగా మారుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నప్ప, రంగన్న, మద్దిలేటి, తిప్పన్న, గిడ్డయ్య, అశోక్, నరసింహుడు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**నిబంధనలు పాటిస్తూ...పోలీసులకు సహకరించండి**



**గుంతకల్లు జూన్ 05 సూర్య న్యూస్ :** జిల్ల ఎస్పీ జగదీష్ ఐ.పీ.ఎస్ మరియు గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గుంతకల్లు ఒకటవ పట్టణ సిఐ బి.మనోహర్ , గుంతకల్లు రెండవ పట్టణ సిఐ ఏపీ.మస్తాన్ , రూరల్ సీఐ ప్రవీణ్ , కసాపురం ఎస్సై వెంకటస్వామి , గుంతకల్లు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు ముస్లిం మత పెద్దలతో మరియు హిందూ మత పెద్దలతో శాంతియుత సమావేశం నిర్వహించారు.బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. పండుగ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా గోవధ నిషేధ చట్టం గురించి మరియు అనిమల్ ట్రాన్స్పోర్ట్ గురించి వివరించడం జరిగింది.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం

**చెట్లు నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం**

**గుత్తి జూన్ 05 సూర్య న్యూస్** జాతీయ పర్యావరణ పరిరక్షణదినోత్సవం సందర్భంగా పట్టణంలో అధికారులు మరియు ఎన్జీవోలు కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మొదటగా పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర మానవహారంగా ఏర్పడి పర్యావరణ పరిరక్షణకు చేయాల్సిన పనుల గురించి మరియు ప్లాస్టిక్ నిషేధం గురించి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా అవగాహన కల్పించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అంటూ మానవహారంగా ఏర్పడిన వారందరితో ప్రమాణం చేయించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహం నుంచి చిల్డ్రన్స్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. చిల్డ్రన్స్ పార్క్ లో చెట్లను నాటి పాదులు తీసి వాటిని సంరక్షించేలా పార్కులోకి వచ్చే వారికి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం గేట్స్ కాలేజీలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో ప్రభాకర్ రావు గేట్స్ కాలేజీ కరస్పాండెంట్ పద్మావతి డైరెక్టర్ వాణి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు చేయాల్సిన ఆచరణల గురించి వివరంగా తెలియ చెప్పడం జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చెట్లను






పెంచాల్సిన అవసరాల గురించి మరియు ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి ఒక్కరూ మన ఇంటి నుంచే మొదలు పెట్టాలని బయటికి వెళ్లేటప్పుడు కచ్చితంగా జూట్ మరియు కాటన్ బ్యాగులను తీసుకుని వెళ్లి ప్లాస్టిక్ కవర్లను వదిలేయాలని చెప్పడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ సమాజంలో ప్రతి ఒక్కరికి బాధ్యతగా భావించి పరిరక్షించుకోవాలని భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనదే అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ఎన్జీవోలు చేస్తున్న కృషి గురించి అలాగే ఇంకా మీరు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని కాలుష్య నివారణకు నడుం బిగించి మంచి వాతావరణాన్ని పెంపొందించేలా చేయాలని కోరడం జరిగింది. ఎంపీడీవో ప్రభాకర్ రావు, గేట్స్ కాలేజీ కరస్పాండెంట్ పద్మావతి మరియు డైరెక్టర్ వాణి ని ఎన్జీవోలు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయ్ ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్ నరసింహులు,వర్షా ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు అర్ వెంకటేష్,మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, హర్షిని ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు కాయపాటి నరేష్ యాదవ్, దివ్య ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు బండారు ధనుంజయ, రూరల్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ , మహానందరెడ్డి, తేజ ఉమెన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యుడు పఠాన్ ఫరూక్, జీవనజ్యోతి ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు నీలూరు రుషింగప్ప, రెయిన్బో ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు కే శారద, లక్ష్మీ మహిళా మండలి అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి నా...ఆకృత్యాలా...!

**ఏడాది కూటమి పాలనపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే**

**అభివృద్ధి శూన్యం..ఆర్భాటాలు అదరహో**

**నెల్లూరు జూన్ 05 సూర్య న్యూస్ :** ఆద్యంతం హాస్యోక్తులు,చలోక్తులతో దుమ్ము దులిపిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి.కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కు



సమాధానంగా గురువారం ప్రతాప్ రెడ్డి పెట్టిన ప్రెస్ మీట్ గంటా 30 నిముషాలు ఉల్లాసభరితంగా జరిగింది.చాన్నాళ్ల తర్వాత ప్రతి అంశం పై ప్రతాప్ రెడ్డి మాట్లాడిన తీరు కృష్ణారెడ్డి ని ఎండగట్టిన తీరు కావలి ప్రజలను ఆలోచింపచేసిందనటం లో అతిశయోక్తి లేదు.తుమ్మల పెంట రోడ్ విషయంలో కృష్ణారెడ్డి మోపిన నిందలు ఈ రోజు వాస్తవాలను బయట పెట్టడం ద్వారా బయటపడ్డట్టు అయింది.బీచ్ పాయింట్ అయిన తుమ్మల పెంట రోడ్ లో ప్రస్తుత ఎమ్మెల్యే కృష్ణారెడ్డి 9 కోట్ల బ్రిడ్జ్ లను కాన్సిల్ చేయించారని,సైడ్ డ్రైన్స్ తీసేశారని బయట పెట్టడం తో తీర ప్రాంతాల్లో ప్రజలు తూ తూ మాత్రంగా రోడ్ వేస్తున్నారా అని చర్చించుకుంటున్నారు.ప్రభుత్వం వచ్చిన తర్వాత వందలాది మందిపై మహిళలు అని కూడా చూడకుండా అక్రమ కేసులు బనాయించడం టీచర్ గా గతంలో చేసిన మీకు తగునా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అని ప్రశ్నించారు.శిలా ఫలకం కూల్చివేత సాకుతో విలేకరులపై,వైసీపీ నేతలపై 307 హత్యాయత్నం కేసు పెట్టడం రౌడీ రాజకీయం చేయడం కాదా అని కృష్ణారెడ్డి ని నిలదీశారు.గత పదేళ్లలో నేను అవినీతి చేస్తే రౌడీయిజం చేస్తే నా గురించి రాయండి.తప్పేం లేదు అని విలేఖరులకు సూచించాడు.ఎందరు చెప్పినా నా పక్కన ఉన్న శకుని ని నేను గుర్తించకపోవడం పొరపాటు కానీ అతను చేసిన తప్పులకు,పాపాలకు నా మీద బురద జల్లుడు హాస్యాస్పదంగా ఉంది అని అంటూ...ఇప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కి త్వరలోనే సుకుమార్ రెడ్డి వెన్నుపోటు పొడవడం ఖాయం అని పేర్కొన్నారు.అయినా కృష్ణారెడ్డి పక్కన టీడీపీ వాళ్ళు ఎక్కడున్నారబ్బా...? అందరూ నా దగ్గర నుంచి వెళ్లిన వైసీపీ వాళ్లే కదా...! అసలు కృష్ణారెడ్డి మా వైసీపీ యే కదా నేడు టికెట్ రావడంతో ఆయన టిడిపి ఎమ్మెల్యే అయ్యారు అంటూ ఛలోక్తులు విసిరారు.పేదల కడుపు కొట్టే ఉదయగిరి బ్రిడ్జి వద్ద ఉన్న షాపుల వ్యవహారం పై త్వరలో ఉద్యమం చేయనున్నామని తెలిపారు.ఒక లక్షా ఎనభై వేల రూపాయలు పేద ప్రజలు ఎలా కడతారు.5 వేలు నెలకు రెంట్ కట్టడం సాధ్యమా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.వ్యాపారి ఒకరు, రియల్టర్లు ఒకరు పార్టీ నుంచి వెళ్లడంపై వారిపై ఒత్తిడి నాకు తెలీదు.పాపం పోనివ్వండి అని సానుభూతి తెలిపారు.కావలి లో రియల్ ఎస్టేట్ రంగాన్ని సర్వనాశనం చేసింది నేటి ఎమ్మెల్యే అని పేర్కొన్నారు.అమృత్ పథకం కాంట్రాక్టర్ బీద. రవిచంద్ర కి బాగా సన్నిహితుడు. అమృత్ పథకం టీడీపీ హయంలో జరిగిందని దమ్ముంటే విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరుజిల్లా ఎస్ సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు,పట్టణ 22 వా వార్డ్ ఇంచార్జ్ గంధం ప్రసన్న,23 వా వార్డ్ ఇంచార్జ్ కనపర్తి రాజశేఖర్,25వ వార్డు ఇంచార్జ్ నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, మహిళా నాయకులు సీతమాలక్ష్మి, చెవూరు పద్మ, నాగేశ్వరమ్మా ,వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




**రాయదుర్గం జూన్ 05 సూర్య న్యూస్:** కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వృక్ష శాస్త్రము మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త నేతృత్వంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వృక్షశాస్త్ర, భౌతిక శాస్త్ర అధ్యాపకులు విజయ్ కుమార్ , సీజీవి ప్రసాద్, చంద్రశేఖర్ లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ విషయపరంగా చూస్తే మన కళాశాల అందుకు ఉదాహరణగా కనిపిస్తుందన్నారు. ఇక్కడ పచ్చదనాన్ని కాపాడడంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఒక బాధ్యతగా తీసుకున్నారని అందరూ ఇలాగే బాధ్యత తీసుకుంటే పర్యావరణ పరిరక్షణ చేయవచ్చునన్నారు.విద్యార్థినీ విద్యార్థులుపర్యావరణ సమతుల్యతను కాపాడడం ఒక లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీవోలు డి.నారాయణ, దొడ్డ నాగప్ప లు మాట్లాడుతూ మన జీవితాలు బాగుండాల%శీ%టే పర్యావరణ సమతుల్యతను కాపాడవలసిన బాధ్యత ఉందన్నారు. పర్యావరణానికి కీడు కలిగించే వస్తు వినియోగం,పనులు పనికిరాదన్నారు. కళాశాలలో ప్రస్తుతం ఉన్న పచ్చదనాన్ని పెంచేందుకు విద్యార్థులు చొరవ చూపాలన్నారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విజయ్ కుమార్ ,జి.సి.వి. ప్రసాద్ , చంద్రశేఖర్ ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లులు డి నారాయణ సి దొడ్డ నాగప్ప, రికార్డ్ అసిస్టెంట్ అస్లాం, తోటమాలి గంగన్న,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సుమంత్ ఎన్విరాన్మెంట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**పెద్దవడుగూరు జూన్ 05 సూర్య న్యూస్** ప్రకృతిని ప్రేమిద్దాం..పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేద్దాం.. ప్లాస్టిక్ వినియోగాన్ని అడ్డుకుందాం...మొక్కలు నాటి ప్రకృతి విపత్తులు రాకుండా మనల్ని మనం కాపాడుకొందామని పలువురు అధికారులు పిలుపునిచ్చారు. గురువారం పెద్దవడుగూరు గ్రామంలో సుమంత్ ఎన్విరాన్మెంటల్ రూరల్ అగ్రికల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, ఎంపీడీవో



బారాన్ సాహెబ్, ఎస్ .ఐ.ఆంజనేయులు, వెలుగు ఎపిఎం ఖలీల్, ఏ పి డి..పుల్లారెడ్డి, ఐసీడిఎస్. సూపర్వైజర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పు ఏర్పడి, ప్రకృతిలో అనేక అనర్థాలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, రుతువులలో మార్పు లాంటి అనర్థాలకు మూలం పర్యావరణ పరిరక్షణలో మనిషి చేసిన నిర్లక్ష్యం అని వారు వివరించారు. ఎక్కడపడితే అక్కడ గనుల తవ్వకాలు జరగడం, భారీగా పెరిగిన వాహనాల సంఖ్య, పరిశ్రమల ఏర్పాటుతో జరుగుతున్న వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం ప్రాణులు మనుగడకు కష్టంగా మారిందని ఆందోళన. వ్యక్తం చేశారు..ఈ నేపథ్యంలో మనిషితోపాటు ప్రకృతిలో గల అనేక ప్రాణుల ను కాపాడేందుకు పర్యావరణ పరిరక్షణ జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.ముఖ్యంగా మనిషి స్వార్థ ప్రయోజనాల కోసం అడవుల్ని ఇష్టారాజ్యంగా నరికివేయడం తో అనేక అనర్థాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ ముప్పు నుండి ప్రకృతిని కాపాడేందుకు అడవుల సంరక్షణ జరగాలనీ,అదే విధంగా మొక్కలు విరివిగా నాటి సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం వందలాది మొక్కలు నాటారు.కాగా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ మొక్కుబడిగా మొక్కలు నాటడం కాకుండా నాటిన ప్రతి మొక్కను పరిరక్షిస్తామని ప్రకటించారు.అనంతరం స్త్రీశక్తిభవనం, అంగన్వాడి కేంద్రాల వద్ద సుమారు వందమొక్కలు నాటించి ప్రధాన వీధుల వెంట ర్యాలీప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధిహామి పథకం ఇన్చార్జ్ ఎపీవో విజయ్, సుమంత్ ఎన్విరాన్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు రామాంజనేయులు,ఆదర్శ మండల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సుజాత, ఉపాధిహామి పథకం క్షేత్రస్థాయి సహాయకులు శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాల సిబ్బంది శివప్రసాద్, జనచైతన్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్ నందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**ప్రొద్దుటూరు జూన్ 05 సూర్య న్యూస్:** గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదని గవర్నమెంట్ హాస్పిటల్ లో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ గవర్నమెంట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు రాఘవ వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదని వారి కుటుంబాలు ఎలా జీవిస్తాయని అన్నారు వారికి ఇస్తున్న వేతనము చాలా తక్కువ వేతనమిస్తూ వెట్టి చాకిరి చేయించు



కుంటున్నారు.కనీస వేతనం 16 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇచ్చిన కాంట్రాక్టర్ ఇవ్వడం లేదు కావున కాంట్రాక్టర్ రద్దుచేసి ఆయనపై కేసు నమోదు చేయాలని అన్నారు కొందరికి పీఎఫ్ ఈఎస్ఐ ఏళ్ల నుంచి జమ చేయలేదు వెంటనే వారికి పిఎఫ్ ఈఎస్ఐ జమ చేయాలి పై సమస్యల పరిష్కరించకుంటే పనులు మానేసి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో గవర్నమెంట్ హాస్పిట లు యూనియన్ కార్యదర్శి కళావతి, అధ్యక్షులు రత్నమ్మ కార్యదర్శి గంగాధర్, కమిటీ సభ్యులు రాణి రామేశ్వరం, లక్ష్మి, చెన్నమ్మ, మార్తమ్మ మల్లమ్మ దేవి, దుర్గ, జ్యోతి,దస్తగిరి ప్రసాదు, మరియు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

సూర్య



## మెగా డీఎస్సీ 2025 జిల్లాలో
# 7 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ..

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం బ్యూరో జూన్0 5 సూర్య న్యూస్ :** జిల్లాలో ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహించే మెగా డీఎస్సీ – 2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మెగా డీఎస్సీ – 2025 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా డీఎస్సీ – 2025, టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్ట్ ను జూన్ 6వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ కోసం అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏడు కేంద్రాలలో మెగా డీఎస్సీ – 2025 నిర్వహించడం జరుగుతుండగా, అనంతపురం నగరంలో ఐదు కేంద్రాలు, గుత్తి, తాడిపత్రి పట్టణాల్లో ఒక్కో కేంద్రం చొప్పున పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ – 2025 నిర్వహణ కోసం డిఆర్ఓని ఇంచార్జ్ అధికారిగా నియమించడం జరిగిందని, జిల్లాలోని 7 పరీక్ష కేంద్రాలకు ఏడుమంది డిప్యూటీ కలెక్టర్లను ఇంచార్జ్ అధికారులుగా నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ కలెక్టర్లు ప్రతిరోజు పరీక్ష కేంద్రాలకు వెళ్లి తనిఖీలు చేయాలని, తాను కూడా యాదృచ్ఛికంగా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తానన్నారు. జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సైన్ బోర్డ్స్ ఉండాలన్నారు. పరీక్షల కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వివరాలలోకి వస్తే 1)శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రోటరీపురం, బుక్కరాయసముద్రం మండలం, అనంతపురం. 2)అనంతలక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఇటుకలపల్లి, ఎస్కేయూ, అనంతపురం. 3)శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హంపాపురం, ఎన్.హెచ్7, అనంత పివిసి పైప్స్ వద్ద, రాప్తాడు మండలం, అనంతపురం. 4)నేషనల్ కౌన్సిల్ ఫర్ ద చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా, ప్లాట్ నెంబర్ 50, 51, 8వ క్లాస్, చిన్మయ నగర్, ప్రసన్నాయన పల్లి, ఎల్ఆర్జి స్కూల్ వద్ద, అనంతపురం. 5)గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్.హెచ్44, గుత్యానంతపురం విలేజ్, పెద్దవడుగూరు మండలం, అనంతపురం జిల్లా, గుత్తి. 6)శ్రీ సి.వి.రామన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, భారత్ పెట్రోల్ బంక్ వద్ద, అనంతపురం రోడ్డు, తాడిపత్రి. 7)పివికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రుద్రంపేట, సనప రోడ్, అనంతపురం.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, డిఎస్పీ వెంకటేశులు, డిఈఓ ప్రసాద్ బాబు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిఎంహెచ్ఓ కార్యాలయం ఏఓ గిరిజ మనోహర్ రావు, ఏపీఎస్ఆర్టీసీ సూపరింటెండెంట్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చని గన్నవరం లక్ష్యం

**: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్**

**గన్నవరం జూన్ 05 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలో పచ్చదనం పెంపొందించేదుకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



తెలిపారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో గురువారం ఉదయం మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని యార్లగడ్డ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై గన్నవరం నియోజవర్గంలోని గ్రామాలతో పాటు నియోజకవర్గం ప్రారంభ గ్రామమైన రామవరపాడు నుంచి చివరి గ్రామమైన బొమ్మలూరు వరకు పచ్చదనాన్ని పెంపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే బాపులపాడు లో మొక్కలు నాటామని, గన్నవరంలోనూ మొక్కలు నాటుతున్నామని, మరో 10 రోజుల్లోనూ రామవరపాడులోనూ మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని వివరించారు. గతంలో గన్నవరం విమానాశ్రయం నుంచి రామవరప్పాడు వరకు 45వేల చదరపు మీటర్లు ఉన్న పచ్చదనాన్ని మరో 45వేల చదరపు అడుగులకు పెంచుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో 427 పరిశ్రమలకు భూములు కేటాయించామని భూమి కేటాయించిన తర్వాత 18 నెలల్లో పరిశ్రమ ప్రారంభించకపోతే భూ కేటాయింపులను రద్దు చేస్తామని హెచ్చరించారు. మల్లవల్లి లో ప్రస్తుతం ఉన్న పారిశ్రామికవాడకు అదనంగా మరో 450 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించనున్నట్లు యార్లగడ్డ తెలిపారు. వీరపనేని గూడెంలో పరిశ్రమల ఏర్పాటుకు 50 ఎకరాల భూమి అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆసక్తి గల పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గన్నవరంలో అక్రమ కేసులు పెడుతున్నారన్న వైసీపీ నాయకుల ఆరోపణలను యార్లగడ్డ వద్ద మీడియా ప్రస్తావించగా ప్రస్తుతం వైసిపి నాయకులు చెబుతున్న కేసులన్నీ వైసీపీ ప్రభుత్వంలో పెట్టినవేనని గుర్తు చేశారు. టిడిపి కార్యాలయం దాడి, నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ ఈ రెండు కేసులు వైసీపీ ప్రభుత్వంలోనే నమోదు చేసారని చెప్పారు. మినప చేను తొక్కించారంటు జగన్మోహన్ రెడ్డి పై కేసులు పెట్టింది ఎవరని ప్రశ్నించారు. అక్రమ కేసులు అంటున్న వారంతా అప్పట్లో ఏ పార్టీలో ఉన్నారని సూటిగా ప్రశ్నించారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అక్రమ కేసు కూడా పెట్టలేదని తన స్థాయికి తగ్గ వాళ్ళు వస్తే దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని యార్లగడ్డ సవాల్ చేశారు. గత ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసిపి పాలకులు సాగునీటి రంగాన్ని గాలికి వదిలేయడంతో బుడమేరుతోపాటు, పంట కాలవలకు గండ్లు పడి సాగునీటి ఇబ్బందులు తప్పటం లేదన్నారు. పంట కాలువలకు గత ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో కాలువలు గండ్లు పడి సాగునీటి ప్రవాహానికి ఇబ్బందిగా ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన కాలువల మరమ్మతులు పూర్తి చేసిన అనంతరం సాగునీటి విడుదల చేయనున్నట్లు యార్లగడ్డ వివరించారు. రోగుల సౌకర్యార్థం కానూరు శేష మాధవి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, బిజెపి నాయకులు చిగురుపాటి కుమారస్వామి, నాదెండ్ల మోహన్, టిడిపి నాయకులు దొంతు చిన్న, ఆళ్ల గోపాలకృష్ణ, మద్దినేని వెంకటేశ్వరరావు, కొమ్మరాజు సుధీర్, మేడేపల్లి రమ, మొవ్వ వెంకటేశ్వరావు, కొమ్మారెడ్డి రాజేష్, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గొడ్డళ్ళ చిన్న రామారావు, మూల్పూరి సాయి కళ్యాణి, పడమట రంగారావు,పాలడుగు మల్లికార్జునరావు, యానమదల సతీష్ తదితర టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఆపితే.. ఆగేది కాదు...!

## సర్వేపల్లి ప్రజలలో నాన్న పై ఉన్న అభిమానం:కాకాణి పూజిత

**నెల్లూరు జూన్ 05 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితమ్మ కాకాణి పూజితమ్మ మీడియాతో మాట్లాడుతూ..వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి, వాడ వాడల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి, వారి నిరసనను తెలిపారు.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తవుతున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది.అరకొరగా పథకాలు అందిస్తూ, ప్రజలను మభ్యపెడుతున్నారు.కూటమి ప్రభుత్వంపై అసంతృప్తితో, ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు నిరసన తెలియజేస్తున్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతో పాటు శాంతిభద్రతలు ఎక్కడా క్షీణించకుండా సుపరిపాలనను అందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ప్రజలతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమమే వెన్నుపోటు దినం.ప్రభుత్వం, అధికారులు ప్రజల సంక్షేమం కోసం పనిచెయ్యాలి.అధికారులు పరిధి దాటి ప్రజలపై నియంతలా ప్రవర్తిస్తున్నారు, ఇది ఎంతవరకు సమంజసం.కూటమి ప్రభుత్వం ప్రజలపై ఒక నియంతలా వ్యవహరిస్తుంది. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుంటే అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు.నాయకులు, ప్రజల సమస్యల గురించి మాట్లాడకూడదు అనే విధంగా వీరి వ్యవహారం ఉంది.ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజలు అంతే ఉత్సాహంతో, నిరసన కార్యక్రమంలో స్వచ్ఛందంగా



పాల్గొన్నారు.ప్రజల కోసం పోరాడే వారికి ప్రజలు అండగా నిలుస్తారన్నమాట నిన్న వేలాది మందితో జరిగిన నిరసన కార్యక్రమం ఒక ఉదాహరణ. అధికారులు మీడియాను కూడా అడ్డుకున్న పరిస్థితిని చూశాం.కూటమి ప్రభుత్వంలో పత్రికలకు కూడా స్వేచ్ఛగా వ్యవహరించే పరిస్థితులు లేవా!ప్రజలను, ప్రజల కోసం పోరాడే నాయకులను ఆపేందుకు ప్రయత్నించారు చివరకు, మీడియా గొంతును కూడా నొక్కాలని చూశారు.అధికారులు ప్రజల కోసం పనిచేయాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అంతిమంగా ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రథమం. తమ నిరసనను తెలియజేయడానికి వచ్చిన ప్రజలపై, అధికారులు విరుచుకుపడటం అధికార దుర్వినియోగానికి అద్దం పడుతుంది.ఇటువంటి చర్యలకు దేవుడు రేపటి రోజున ప్రతిదానికి సమాధానం ఇస్తాడు.నాన్న ని జైల్లో పెట్టినా, కార్యకర్తలు, నాయకులను ఇబ్బందులకు గురిచేసినా, కేసులు పెడతామని భయపెట్టినా, వాటన్నింటిని దాటి నిరసన కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయడం సంతోషాన్ని కలిగించింది. అరెస్టులతో కేసులతో నాన్నపై సర్వేపల్లి ప్రజలకు ఉన్న అభిమానాన్ని ఆపలేరు. నిరసన కార్యక్రమంలో అధికారులు మమ్మల్ని అడుగడుగున అడ్డుకున్నా, మాకు రక్షణగా సర్వేపల్లి ప్రజలు నిలబడ్డారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి మాకు నాయకుడు మాత్రమే కాదు మార్గదర్శి కూడా.. కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కార్యక్రమం చేపట్టలేదని అవహేళనతో అడ్డంకులు సృష్టించినా వారందరికీ ఈ కార్యక్రమం విజయవంతం కావడం చెంపపెట్టు..మేము కార్యక్రమం చేయగలమనే నమ్మకంతో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు మిథున్ రెడ్డి గారికి, గురుమూర్తి కి ధన్యవాదాలు.మా కుటుంబానికి మెండుగా సర్వేపల్లి ప్రజల అభిమానం, ప్రేమ ఉందని గమనించాలి.ప్రజలు చేసిన ఈ నిరసన కార్యక్రమం ప్రభుత్వానికి కనువిప్పు కావాలి అని తెలిపారు.ప్రభుత్వ పెద్దలు ఇకనైనా ఇటువంటి చర్యలకు స్వస్తి పలికి ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని కోరుతున్నాం.ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, లెక్కచేయకుండా, మాకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటాం.వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సర్వేపల్లి ప్రజలకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## విక్టరీ విద్యార్థుల ప్రతిభకు ఆంధ్రప్రదేశ్
# ప్రభుత్వ పట్టాభిషేకం

**అస్సాం వ్యక్తం చేసిన విక్టరీ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం**

**రైల్వే కోడూరు జూన్ 05 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విడుదల చేసినటువంటి ప్రతిభా అవార్డులకు విక్టరీ చిన్నారులు ఇద్దరు ఎంపిక కావడం అయినది.



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో రాష్ట్రస్థాయిలో 595 మార్కుల తోటి 5వ ర్యాంకు సాధించిన చరితార్థని మరియు 591 మార్కులతో 9వ ర్యాంకు సాధించినటువంటి వైష్ణవికి అవార్డులు దక్కటమైనది. త్వరలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి చేతులమీదుగా ఇద్దరికీ ప్రతిభ అవార్డులతో పాటు సంవత్సరానికి 20వేల రూపాయలు స్కాలర్షిప్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి మరియు కరస్పాండెంట్ నరసింహారెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం ఇరువురిని అభినందించడం జరిగినది. ఇదివరకు కూడా ప్రతి సంవత్సరం విక్టరీ స్కూలుకు ప్రతిభా అవార్డులు రావడం ఆనవాయితీగా జరుగుతూనే ఉంది. విద్యార్థుల తల్లిదండ్రులు నా పిల్లలు విక్టరీలో చదవటం నా అదృష్టంగా భావిస్తున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విక్టరీ నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశం

**శింగనమల జూన్ 05 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలోని నార్పల మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఆద్వర్యంలో నైపుణ్య కేంద్రం ఏర్పాటు



చేసినట్లు ప్రిన్సిపాల్ డేవిడ్ తెలియజేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్య కేంద్రంలో విద్యను పూర్తి చేసి లేదా మద్యలో చదువు ఆపివేసిన నిరుద్యోగ యువతీ,యువకులకు వారి నైపుణ్యాలకు తగిన విధంగా కావలసిన అంశాల యందు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వారికోసం ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.శిక్షణ కేంద్రంలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ , ఫిట్టర్ ఫాబ్రికేషన్ కోర్సులలో 3 నెలలు పాటు ఉచితంగా శిక్షణ అందించి సర్టిఫికెట్ అందించి ప్రముఖ కంపెనీల యందు ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలియజేశారు.ఈ ఉద్యోగాలకు పదవ తరగతి ఆ పైన చదివిన వారు అర్హులరని తెలియజేశారు.ఆసక్తి గల వారు జూన్ 10 వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9010039901 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

**: సీఐ.నరసింహులు**

**వేంపల్లి జూన్ 05 సూర్య న్యూస్:** ప్రజలందరూ కలిసి మెలిసి శాంతియుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని వేంపల్లి సీఐ నరసింహులు, తెలిపారు. గురువారం స్థానిక పోలీసు కార్యాలయంలో వివిధ మతాల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



సీఐ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. నిబంధనల మేరకు పోలీసులకు సహకరించాలని అన్నారు. వేంపల్లి మత సామరస్యానికి ప్రతీకగా కొనసాగుతున్నదని అన్నారు. ఏమైనా సమస్యలుంటే డయల్ 100కిగాని, స్థానిక పోలీసులకు గాని తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రంగారావు, తిరుపాల్ నాయక్ తో పాటు పోలీసు సిబ్బంది మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెం ఆశ్రమంలో...
# మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు


**అల్లూరు జూన్ 05 సూర్య న్యూస్** గొల్లపాలెం చైల్డ్ ఆశ్రమంలో కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి 62వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది జూన్ 4 నార్త్ అములూరు లోని చైల్డ్ ఆశ్రమం




లో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి రామిరెడ్డి ఆదిలక్ష్మి పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలకి తినిపించారు.అనంతరం పిల్లలకు పుస్తకాలు చాక్లెట్లు తదితర తినుబండరాలను అందించారు.ఈ ఆశ్రమంలో సుమారు 250 మంది అనాథ పిల్లలను హక్కున చేర్చుకొని వారి ఆలనా పాలన చూస్తూ వస్తున్నారు.రామిరెడ్డి దంపతుల దాతృత్వంతో ఎంతోమంది నిరుపేద చిన్నారులకు ఆ ఆశ్రమ నిర్వాహకులు కళ్ళల్లో ఆనందం వర్ణాతీతం ఈ ఆశ్రమం నిర్వాకులు రామచంద్ర శరత్ బాబు మాట్లాడుతూ రామిరెడ్డి దంపతులు ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు చదువు తో పాటు అన్ని సౌకర్యాలను కల్పించడం ఆనందంగా ఉందన్నారు అలాగే అవసరాలను రామిరెడ్డి తీరుస్తున్నట్లు తెలిపారు..30 ఏళ్లు పాటు ఈ ఆశ్రమం నిర్వహించడం అందుకు రామిరెడ్డి దంపతులు సహకరించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు.. నీలం సాయికుమార్ బీద రమేష్ బాబు కరుణాకర్ గొల్లపాలెం శివ మాధవరావు జంషీర్,, మహిళా నాయకుల తులసి నాగేశ్వరమ్మ లత, సురేఖ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలు

**రాయదుర్గం జూన్ 05 సూర్య న్యూస్:** హరితాంధ్ర ప్రదేశ్ కోసం కోటి మొక్కలు నాటుతున్నాం,ఏపీలో 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం,నాటిన మొక్కల పరిరక్షణ బాధ్యత అందరిదీ.చెట్లతోనే మానవళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గారి తనయుడు కాలవ భరత్ స్పష్టంచేశారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం, వన మహోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ఐదు వేల మొక్కలను నాటారు గురువారం గుమ్మగట్ట మండలం బిటి ప్రాజెక్ట్ గ్రామంలో కేజీబీవీ పాఠశాల ఆవరణలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న లతో కలిసి కాలవ భరత్ మొక్కలు నాటారు ఈ సందర్భంగా కాలవ భరత్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.





పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్ర ప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ,ఏపీఓ సురేష్, 75 వీరాపురం సర్పంచ్ నాగరాజు, డీలర్ సత్యన్నారాయణ,పైదొడ్డి రాజు, బెలోదు సంజీవ, మూర్తి,శివరాజు,ఎస్సిసెల్ జిల్లా అధికార ప్రతినిధి అంజి,సూరి,ఐటీడీపీ మండల అధ్యక్షులు రవిచంద్ర, స్కూల్ చైర్మన్ రాజు,పంచాయతీ రాజ్ ఫీల్డ్ అసిస్టెంట్లు,కేజీబీవీ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## విద్యుత్ షాక్ తో కార్మికునికి తీవ్రగాయాలు



**జగ్గయ్యపేట జూన్05 సూర్య న్యూస్ :** మండలంలోనిషేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డు సాయి నగర్ లో గురువారం విద్యుత్ శాఖ ఆర్ డియస్ యస్ స్కీం పనులలో పాల్గొన్న జార?ండ్ రాష్ట్రానికి చెందిన రోజు వారీ కాంట్రాక్ట్ కార్మికుడు బీర్ సింగ్ 11కేవి కరెంట్ షాక్ తో ప్రమాదానికి గురయ్యాడు బీర్ సింగ్ ను జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు.

## చెట్టు కొమ్మ విద్యుత్ వైర్లపై పడింది

**- 09 ఏళ్ల చిన్నారి మృతి**



**రాజమహేంద్రవరం జూన్ 05సూర్య న్యూస్:** ధవలేశ్వరంలోని బస్టాండ్ వెనుకవైపు మంగళవారం మధ్యాహ్నం జరిగిన విషాదకర ఘటన ఒక చిన్నారి ప్రాణాన్ని తీసుకుంది. పొదిరోజు చెట్టుకొమ్మ ఒకటి ఆకస్మాత్తుగా విద్యుత్ వైర్లపై పడటంతో, ఆ వైర్లు తెగి అక్కడ ఆడుకుంటున్న పిల్లలపై పడ్డాయి. ఈ ఘటనలో 9 ఏళ్ల పాతూరి అక్షర కు విద్యుత్ షాక్ తగలడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందింది. మరో చిన్నారి దేవదాసి లిషిత





గాయపడినట్లు సమాచారం. ఆమెను తక్షణమే రాజమహేంద్రవరంలోని విజయసాయి హాస్పటల్‌కు తరలించగా, ప్రస్తుతం ఆమెను డాక్టర్లు అబ్జర్వేషన్‌లో ఉంచినట్లు తెలియజేశారు. ఘటనతో పాతపేట ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది. ప్రాణం కోల్పోయిన అక్షర ఉదయం వరకు ఇంటి వద్ద సరదాగా ఆడుకుంటూ గడిపిందని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. స్థానికులు విద్యుత్ శాఖపై విమర్శలు వ్యక్తం చేస్తూ, పాత వార్డుల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు, చెట్లు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఈ విషయంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

## జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో నీటి తనిఖీలు

**తాళ్లపూడి జూన్ 05 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని పోచవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ జలజీవన్ మిషన్ కమిటీ పర్యటన చేశారు. కేంద్రం నుండి వచ్చే నిధులు



సక్రమంగా ప్రజల త్రాగునీటికి ఉపయోగిస్తున్నారా లేదా అనే దానిపై ఆరా తీశారు.అలాగే నీటిని పరిశుభ్రం చేసి గ్రామ ప్రజలకు అందిస్తున్నారా లేదా అనే విషయంపై కూడా ఆరా తీసినట్లు సమాచారం ఈ సందర్భంగా రాజమండ్రి ఆర్ డబ్ల్యు ఎస్. ఈ.ఈ. బి.వి. గిరి మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ జే.ఈ.ల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరికీ పరిశుభ్రమైన నీరుని అందిస్తున్నామని అలాగే ల్యాబ్ టెక్నీషియన్స్ తో నీటిని శుభ్రం చేయించి మండలంలో ప్రతి గ్రామానికి అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ ఈ. ప్రవీణ్, జే. ఈ. ఎస్.కె సూర్జహన్ పోచవరం గ్రామపంచాయతీ కార్యదర్శి పి. రామలక్ష్మి, వైకాపా మండల మాజీ కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు తో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**కోవూరు జూన్ 05 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమనిఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని కోవూరు





ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం కోవూరు మండలం గుమళ్లదిబ్బ గ్రామంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాలలో మొక్కలు నాటారు. పేదల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి వారికి అవసరం అయిన పనులు చేయించుకోవాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో 76 లక్షల వ్యయంతో పాటూరు చేనేత క్లస్టర్ వచ్చిందని వివరించారు. రాబోయే రోజుల్లో ఎస్టీ ప్రజలకు మరింత మేలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామంలో ఎస్టీ ప్రజలు ఎవరైనా ఉండి వారికి పక్కా ఇళ్లు లేకపోయినా, స్థలాలు లేనివారికి తప్పకుండా ఇంటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అలాగే అవినీతికి తావు లేని అభివృద్ధే తమ నినాదమని, సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నాన్నారు. గుమళ్లదిబ్బ గ్రామంలో ప్రధానంగా ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చాయని, సమస్యలను వీలైనంత త్వరగా దశలవారీగా పరిష్కరించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోవురు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టే చర్యలు మొదలవుతాయి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం :** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టే చర్యలు మొదలవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు. పట్టణ ప్రాంతంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించే చర్యలు మొదలవుతాయన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎవరూ బొకేలను ఇవ్వరాదని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని ప్రజలు కూడా గమనించాలన్నారు. ఎవరూ కూడా ప్లాస్టిక్ బొకేలను ఇవ్వరాదని పూలు, మొక్కలను అందించాలని, అధికారులు, ప్రజలు అందరూ కూడా దీనిని పాటించాలని కోరారు. ప్రభుత్వ సమావేశాల్లో అధికారులంతా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ లను వాడుతున్నారని, అలా కాకుండా ఎవరికి వారే స్టీల్ బాటిల్స్ లో నీరు తెచ్చుకోవాలన్నారు. అన్ని రకాల ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారిగా నిర్మూలించడాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ ఉపయోగించని జీవన విధానాన్ని అధికారులు, ప్రజలు అలవర్చుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బూరుగుపల్లి శేషారావు

**పదవీ బాధ్యతలు స్వీకరించిన బూరుగుపల్లి శేషారావును కలిసి శుభాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

**నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలని సూచన**







**రాజమహేంద్రవరం/నిడదవోలు జూన్ 05సూర్య న్యూస్ :** నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు స్కిల్ డెవలప్ మెంట్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్ డీసీ) కార్యాలయంలో ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తాడేపల్లి ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బూరుగుపల్లి శేషారావును కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. తమకున్న అపూర్వ అనుభవంతో సమర్థవంతంగా పని చేసి వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు శిక్షణ అందించి వారిలో నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థకు బూరుగుపల్లి శేషారావు మంచి పేరు తీసుకువస్తారని ఆశిస్తున్నానన్నారు.

## జేపీ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయండి

**- టిడిపి యువ నాయకులు మన్యం అశోక్ కుమార్**

**రైల్వే కోడూరు జూన్ 5 సూర్య న్యూస్:** జూన్ 7వ తేదీ ఉదయం రాయచోటి డిస్టిక్ కార్పొరేటివ్ మార్కె మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్గా జయప్రకాశ్ నారాయణ



ప్రమాణస్వీకారాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి భారీ ఎత్తుగా టిడిపి కార్యకర్తలు జేపీ అభిమానులు జూన్ 7 వ తేదీన పట్టణంలోని రాయచోటి రోడ్డు లోని మాధవి కన్వెన్షన్కు చేరుకొని వీక్షించాలన్నారు.టిడిపి కార్యకర్తలు కూటమి నాయకులు జయప్రకాష్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకార మహొూత్సవాన్ని విజయవంతం చేయాలని జెపి యువసేన నాయకులు మన్యం అశోక్ కుమార్ పాత్రికేయుల సమావేశం ద్వారా తెలియజేశారు.వై జయప్రకాశ్, నారాయణ బాబు, కడప డి సి ఎమ్ ఎస్ ఛైర్మన్ ప్రమాణ కూటమి ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల అశోక్ హర్షం వ్యక్తం చేశారు.

## అభివృద్దే లక్ష్యంగా పనిచేయటం నెట్టెం రఘురామ్ అలవాటు

**కె.డి.సి.సి కార్యాలయంలో నెట్టెంకు శుభాకంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్**

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 05 సూర్య న్యూస్:** ఏ పదవి చేపట్టినా ఆ పదవికే వన్నె తెచ్చే నాయకుడు,ఏ పనిలోనైనా అభివృద్ధి సాధించటమే లక్ష్యంగా పనిచేసే బహుముఖ



ప్రజ్ఞాశాలిమాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ అంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు.బందరు రోడ్డులోని కె.డి.సి.సి.బి కార్యాలయంలో గురువారం కృష్ణ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ గా నెట్టెం రఘురామ్ పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ కె.డి.సి.సి.బి కార్యాలయంలో నెట్టెం రఘురామ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఛైర్మన్ గా నెట్టెం నాయకత్వంలో కె.డి.సి.సి.బి మరింత వృద్ధిలోకి రావాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు.నెట్టెంకు స్వఛ్చాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కూడా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బొమ్మసాని సుబ్బారావు,జంపాల సీతారామయ్యలతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చెట్లు మానవుని కి ప్రాణవాయువు అందిస్తాయి

**చెట్లను నాటుదాం ప్రాణాలను రక్షిద్దాం : ఎస్సై ఏపీ శ్రీనివాసులు**



**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 05 సూర్య న్యూస్** చెట్లు మానవునికి ప్రాణ వాయువును అందిస్తాయని చిప్పగిరి ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు పేర్కొన్నారు.గురువారం ప్రపంచ జాతీయ పర్యావరణ వన రక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా చిప్పగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై చెట్లను నాటాడు. సందర్భంగా ఎస్సై ఏపీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటి ప్రయోజనాలను పొందాలన్నారు. చెట్లు కార్బన్డయాక్సైడ్ ను పీల్చుకొని మానవుని ప్రాణవాయువు ఆక్సిజన్ అందజేస్తాయన్నారు. చెట్లు వల్ల రకరకాల ప్రయోజనాలు మానవునికి లభిస్తాయి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న కడప జిల్లా మాల మహానాడు అధ్యక్షులు జేష్ఠది భాస్కర్

**ప్రొద్దుటూరు జూన్ 05 సూర్య న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫార్మా కాలేజీ ఆధ్వర్యంలో జరిగిన




ర్యాలీలో మాల మహానాడు అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ మాట్లాడు తూప్లాస్టిక్ వ్యర్థాలు నేల మరియు నీటిని కలుషితం చేస్తాయని మురుగు కాలువను అడ్డుకుంటాయని మరియు వన్య ప్రాణుల కు నష్టం కలిగిస్తాయని అందువలన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ చెట్ల నరికివేతను అడ్డుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని దీనికోసం మా మాల మహానాడు తరపున కూడా అవగాహన కల్పిస్తామని ఆయన ఈ కార్యక్రమం ద్వారా పేర్కొన్నారు.

## ప్రజా కోర్టులో కూటమి ప్రభుత్వం విఫలమైంది

**ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతాం**

**నెల్లూరు జూన్ 05 సూర్య న్యూస్ :** ప్రజల ఉప్పెనలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోతుంది.ప్రజా కోర్టులో కూటమి ప్రభుత్వం నిర్లక్షాన్ని తెలియచేస్తుంది.గత ప్రభుత్వం మేనిఫెస్టో ను భగవద్గీత,ఖురాన్,బైబిల్ తో పోల్చి అమలు విషయంలో చిత్తశుద్ధి నిరూపిస్తున్నారు.2009 లో సైతం మహిళలకు నెల నెల రెండు వేలు అని,నిరుద్యోగ భృతి అని,ఇంటింటికి కలర్ టీవీ లు 14







విఫలమైంది అని కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతాం.. తగ్గేదేలేదన్నారు. అనంతరం కార్యక్రమన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సరిగ్గా ఏడాది కిందట జూన్ 4వ తేదీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు విడుదల అయిన రోజు.శక్తికి మించిన హామీలు సూపర్ 6 తో పాటు 143 ఇతర హామీలు ఇవ్వడం ద్వారా ప్రజలను ఏ మార్చి ,మోసగించి అధికారం లోకి వచ్చి ఏడాది అయింది అని .ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రోగ్రెస్ ఏంటంటే రెడ్ బుక్ ద్వారా తమకు ఎదురు నిలిచిన వాళ్లపై దారుణమైన కేసులు వేలాది మంది పై పెట్టీ వేధించడం తప్పితే హామీల అమలు అనే మాటే ఎత్తడం లేదు అని తెలిపారు..దేశంలో డి జి స్థాయి అధికారి (పి ఎస్ ఆర్ ఆంజనేయులు) పై కేసు నమోదు చేయడం రెడ్ బుక్ రాజ్యాంగ పాలనకు పరాకాష్ట అనీ తెలిపారు.ప్రశ్నించే గొంతుక పై కక్ష్య సాధింపు రాజకీయాలు తప్పితే హామీల అమలు పై కనీస కార్యాచరణ కూడా లేకపోవడం టీడీపీ మేనిఫెస్టో పై వారి కున్న తో పనిచేసింది.ప్రతి పథకానికి ఒక క్యాలెండర్ ను పెట్టీ ఆ రోజు లబ్ధిదారుల అకౌంట్లలో డబ్బు పడేటట్లు చేసింది.దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒక సంవత్సరం లో 1.51 లక్షల కోట్ల అప్పులు చేయలేదు.కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు తద్వారా వచ్చిన డబ్బులు ఎటు పోతున్నాయో దేవుడికే తెలియాలి.హామీల అమలుకు ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టారని రాష్ట్రంలో పలువురు సోషల్ మీడియా యాక్టివిస్టులు అంటున్నారు.ఎన్నికల కు ముందు బాబు ష్యూరిటీ... భవిష్యత్ గ్యారంటీ అని ఇంటింటికి తిరిగి బాండ్లు ఇచ్చిన టీడీపీ నాయకుల ను ప్రజలు ఏమైపోయాయి హామీలు అని ప్రశ్నిస్తుంటే జవాబు చెప్పలేక మొహం చాటేస్తున్నారు. ప్రధానంగా మహిళలకు 19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకు నెలకు 1500 రూపాయలు,తల్లికి వందనం,రైతు భరోసా,50 ఏళ్ల వయసుకే పెన్షన్,నిరుద్యోగ భృతి వంటి మోసపూరిత హామీలకు ప్రజలు వంచించబడ్డారని అందరూ భావిస్తున్నారు.చంద్రబాబు స్ట్రాటజీ ఏంటంటే ప్రజలకు మతిమరుపు ఎక్కువ కాబట్టి ఎన్ని అసాధ్యపు హామీలైనా ఇవ్వవచ్చు వాటిని ప్రజలు మర్చిపోతారు అని దశాబ్దాలుగా గంటల ఉచిత కరెంట్ అని ఇలా అసాధ్యమైన 100 హామీలు 16 ఏళ్ల కిందటే ఇవ్వడం గమనార్హం.మోసం చేయటం,మాట తప్పటం చంద్రబాబు గుణాలుగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అసెంబ్లీ వేదికగా తూర్పారబట్టారు. ప్రశ్నించడానికి వచ్చాను అని చెప్పే పవన్ కళ్యాణ్ హామీల అమలుపై చంద్రబాబు ను ప్రశ్నించడం మాని మరో 15 ఏళ్లు చంద్రబాబే సీఎం అని ప్రకటించడంతో ప్రజల కోసం నిలబడాల్సిన గురుతర బాధ్యత ప్రతిపక్ష వైసీపీ పై ఉంది.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలపై వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఘోషను ప్రభుత్వానికి తెలియచేస్తూ ప్రజల పక్షం వహించి పోరాటబాటనుచేపట్టింది.వెన్నుపోటు,అబద్దం,మోసం, గ్లోబల్ ప్రచారం అనే నాలుగు పునాదుల పై నిర్మించబడ్డ చంద్రబాబు టీడీపీ నీ జగన్ మోహన్ రెడ్డి ఎలా ఎదుర్కొంటాడు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న గా మారింది. సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా 175 నియోజక వర్గాల్లోని ఇంచార్జ లు,నాయకులు,కార్యకర్తలు ప్రజలను కలుపుకుంటూ ఉద్యమ బాట పట్టాల్సిన సమయం ఆసన్నమైంది.

సూర్య
శుక్రవారం 06 జూన్, 2025

### కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చి
# కౌలు రైతులను ఆదుకోవాలి

**కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సి.హేచ్ హనుమంతరావు**

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 05 సూర్య న్యూస్ :** కౌలురైతులకు కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వత్సవాయి మండల తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు,అర్,ఐ జనార్ధన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సంధ్భంగా సి. హేచ్ హనుమంతరావు మాట్లాడుతూ వత్సవాయి మండలంలోని కౌలు రైతులు గణనీయంగా కౌలు వ్యవసాయం చేస్తున్నారని. గత సంవత్సరం మర్చి పంటలకు గిట్టు బాటు దరలు లేక కౌలు రైతులు తీవ్రంగా నష్టా పోయారు కౌలు రైతులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వక పోవడం వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడిలు, పంట నష్టాపరిహారం కౌలురైతులకు అందడం లేదనీ రైతు భూయాజమని సంతకం పెట్టి అంగీకరిస్తేనే కౌలు ఇవ్వాలని గత ప్రభుత్వ నిర్ణయం వల్ల కౌలు రైతులకు కార్డులు రావడం లేదు.పొలంయాజమని సంతకంతో సంబంధం లేకుండా మండలంలోని కాలు రైతులందరికి కాలు రైలను గుర్తింపు కార్డులు ఇవ్వలని గ్రామాలలో గ్రామసభలు పెట్టి ఆసభలో కౌలు రైతులను గుర్తించి కౌలు వ్యవసాయం చేసే వారందరికి కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం అధ్యక్షులు కె.కోటయ్య, వై.వెంకటరత్నం, బి.పులయ్య, వై.బుల్లబాయి,కె.ప్రసాద్ సీఐటీయు మండల కార్యదర్శి బి.రాము తదితరులు పాల్గొన్నారు.



### అమరావతి జర్నలిస్ట్...
# రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా కడప

**పులివెందుల జూన్ 05సూర్య న్యూస్:** గుంటూరు కేంద్రంగా జూన్ 2 వతేది నుంచి 4వ తేది వరకు జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన అమరావతి జర్నలిస్ట్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా కడప జిల్లా విజయం సాధించింది. లీగ్ మ్యాచ్ లో నెల్లూరు పైన 29 పరుగుల తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ లో విజయనగరం మీద 118 పరుగులు తో ,సెమీఫైనల్ లో శ్రీకాకుళం పై 38 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్ కు దూసుకెళ్లింది. ఫైనల్ మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్ కి దిగిన కడప జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 169/4 పరుగులు సాధించగా చిత్తూరు జట్టు 16 ఓవర్లు ముగిసే సరికి 135/6 పరుగులు సాధించడంతో కడప జట్టు చిత్తూరు జట్టుపై 34 రెండు తేడాలతో విజయం సాధించి రాష్ట్రస్థాయి టోర్నీని సాధించింది. కడప జట్టు అది నుంచి సమిష్టిగా రాణిస్తూ ప్రత్యర్థి జట్టుపై విజయం సాధిస్తూ అమరావతి జర్నలిస్ట్ కప్ ను కడప జట్టు కైవసం చేసుకుంది.విజేత కడప జట్టు సభ్యులు బి.రామసుబ్బారెడ్డి కెప్టెన్(నేటి దినపత్రిక సూర్య బ్యూరో), భాస్కర్ రెడ్డి వైస్ కెప్టెన్(ప్రజాశక్తి),సురేంద్ర యాదవ్(10 టివి స్టాఫ్ రిపోర్టర్) జి.వి.రమణారెడ్డి (వార్త),శేషు(పబ్లిక్ టుడే),మధు(నేటి దిన పత్రిక సూర్య),మాధవ్ రెడ్డి(సాక్షి), ఓబులేష్ (ఐ న్యూస్),జయ ప్రసాద్(సాక్షి), అరుణ్ కుమార్(మన జన ప్రగతి),షరీఫ్ పటాన్(బి ఆర్ కే న్యూస్),సురేష్(టీవీ ,శ్రీనాథ్ రెడ్డి(కే టి వి ఎండి). విజేతలు అయిన కడప జట్టుకి రన్నరప్ అయిన చిత్తూరు జట్టులకు జేసాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.




### జిల్లాలో మత్తు పదార్థాల సాగు, రవాణా, వినియోగాన్ని
# పూర్తి స్థాయిలో అరికట్టాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**ప్రతి విద్యా సంస్థ లో ఈగల్ టీం లు ఏర్పాటు చేయాలి:ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు జూన్ 05 సూర్య న్యూస్:** జిల్లాలో మత్తు పదార్థాల సాగు,రవాణా, వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ (NCORD) సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి సాగు,రవాణా, నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకంపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గంజాయి సాగు రవాణాను నియంత్రించడంతోపాటు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు ముఖ్యంగా ఎక్సైజ్, హెల్త్, మున్సిపల్ కమిషనర్ లు వారు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఈ అంశాన్ని కూడా అజెండాగా చేర్చుకుని అవగాహన పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో డ్రగ్స్ వినియోగించినా, గంజాయి సాగు చేసినట్లు తేలితే, సంబంధిత విఆర్ఓ తో పాటు సర్పంచ్ తదితర గ్రామ స్థాయి అధికారుల పై కూడా కేసులు పెట్టే అవకాశం ఉందని, అందువల్ల జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రగ్స్ నిర్మూలనపై ముద్రించిన పోస్టర్లను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేయించాలని ఆర్డీవో లను ఆదేశించారు. జనరల్ హాస్పిటల్ లోని ఉన్న డి అడిక్షన్ సెంటర్ కు సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన ఫైల్ రన్ చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అధికారులను ఆదేశించారు.డి అడిక్షన్ సెంటర్ లో టెస్టింగ్ కిట్స్ లేకపోతే వాటిని కొనుగోలు చేయాలని సూచించారు.అలాగే అన్ని పాఠశాలలు,కళాశాలలలో యూనివర్సిటీల్లో వాల్ రైటింగ్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో నిర్దేశించిన ఒక రోజు ప్రతిజ్ఞ కూడా చేయించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పంట సీజన్ మొదలైనందున గంజాయి సాగు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రతి విద్యా సంస్థ లో ఈగల్ టీం లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 7 %చీఙూా% కేసులను గుర్తించామని, ఈ సంఖ్య తక్కువైనప్పటికీ అలర్ట్ గా ఉండాలని అధికారులను ఆదేశించారు.. విద్యా సంస్థల్లో హోర్డింగుల ఏర్పాటు,అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జి జి హెచ్ లో ఉన్న డి అడిక్షన్ సెంటర్ యాక్టివ్ గా పని చేయాలని సూచించారు.మత్తు పదార్థాలను వినియోగించిన వారిని పరీక్ష చేసేందుకు టెస్టింగ్ కిట్స్ ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, డిఎంహెచ్వో శాంతి కళ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







# పచ్చని చెట్లను కాపాడుకుందాం ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం

**చెట్ల ఆవశ్యకత పై అవగాహన కల్పిద్దాం ప్రతి నీటి చుక్కను సద్వినియోగ పరుచుకుందాం...చెట్లను నరకకుండా చూద్దాం అటవీ సంపదను కాపాడుకుందాం**

**ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**











**నంద్యాల టౌన్ జూన్ 05 సూర్య న్యూస్:** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూనెపల్లె మున్సిపల్ హై స్కూల్ ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి , ఫారెస్ట్ అధికారులు , జిల్లా డివిజన్ అధికారులు ప్రజలు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ ప్రాధాన్యత గురించి భావితరాలకు చెట్లు ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు అందరి చేత పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఇది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ప్రతి నీటి బొట్టును ఆధా చేసుకుందామని ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధిద్దామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నంద్యాల నూనెపల్లెలోని మున్సిపల్ హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటామని పర్యావరణాన్ని రక్షించే ఈ బృహత్తర కార్యక్రమంలో నేను పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇస్తుందని. చెట్లు మానవ జీవన మనుగడకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను నాటి మరొకరికి ఆదర్శంగా నిలచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని పచ్చని చెట్లు ప్రగతికి సోపానం అని నేటి కాలంలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వంటి వస్తువులను పూర్తిగా నిషేధించాలన్నారు . అంతేకాకుండా వర్షాలు సమృద్ధిగా కురవాలి అన్న కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యపరమైన ఆక్సిజన్ మానవ జీవన మనుగడకు అందించాలన్న చెట్లు ఎంతో అవసరం అని అటువంటి చెట్లను నరకకుండా అటవీ సంపదను కాపాడుకొని భావితరాలకు మనం బాసటగా నిలుస్తూ. చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి నీటి చుక్క కూడా వృధా చేయకుండా కాపాడుకుందామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. అనంతరం వనమహోత్సవం పోస్టర్ ను విడుదల చేశారు అలాగే ప్లాస్టిక్ రహిత వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు.అలాగే నిర్వాహకులకు ,జిల్లా అధికారులకు , సాంస్కృత కార్యక్రమాలు చేసిన చిన్నారులకు ,ఎన్.సి.సి విద్యార్థులకు మెమెంటోస్ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తేజ్ , డీఈవో జనార్దన్ రెడ్డి , ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు , డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ ,19 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మున్నా ,జిల్లా అధికార యంత్రాంగం, అటవీ శాఖ అధికారులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చెట్లను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### చిట్టిబోయిన వారి వివాహ వేడుకల్లో
## ఆర్ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి



**కడప బ్యూరో జూన్ 05 సూర్య న్యూస్:** జిల్లా లోని బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణ మండపం లో మడకలవారి పల్లి గ్రామానికి చెందిన మాజీ కౌన్సిలర్ చిట్టిబొయిన చెన్నయ్య యాదవ్ కుమారుడు ,భాస్కర్,కిన్నెర ల వివాహం గురువారం వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి హాజరై వధూ వరులను ఆశీర్వదించారు.

# అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

**దేవనకొండ జూన్ 05సూర్య న్యూస్:** మండల పరిధిలోని వెలమకూరు గ్రామ శివారులో అప్పుల బాధతో యువరైతు బోయ హరి బాబు 36 “సం” ఆత్మహత్య చేసుకున్నారు.





వివరాల్లోకెళ్తే వెలమకూరు గ్రామానికి చెందిన బోయ హరిబాబు గ్రామ శివారులో జమ్మి చెట్టుకు ఉరి వేసుకున్న సంఘటన గురువారం రోజు మండల పరిధిలో చోటుచేసుకుంది.మృతుడు భార్య బోయ లక్ష్మి తెలిపిన వివరాల మేరకు గ్రామంలో ఆర్.ఎం.పి విధులుగా నిర్వహిస్తూ మరియు కొంత పొలాన్ని కౌలు కు చేసుకొని వ్యవసాయం చేస్తున్నామన్నారు.పంటలు సరిగ్గా రాకపోవడంతో దాదాపుగా పది లక్షల రూపాయలు అప్పు అయిందని ఆ అప్పు తీర్చలేక ఆత్మహత్య కు పాల్పడ్డాడని మృతుడు భార్య బోయలక్ష్మి తెలిపారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణస్వీకారానికి తరలిరండి

**మార్కెట్ యార్డు చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి**



**రాయదుర్గం జూన్ 05 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ నేత, మంత్రివర్యులు నారా లోకేష్, రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవశ్రీనివాసులు ఆశీస్సులతో యువనేత భవిష్యత్ నేత కాలవ భరత్ సహకారంతో రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్మన్ గా ఈ నెల 8 వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు రాయదుర్గం మార్కెట్ యార్డు ఆవరణలో నేను, నాతోపాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయబోతున్నాం.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల వారు, అలాగే రైతులు, వ్యాపారులు, నా శ్రేయోభిలాషులు, ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ఆహ్వానిస్తున్నాను.మీరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాను.

### పలు హుండీ దొంగతనాల్లో
# నిందితుడు అరెస్ట్

**95 వేల రూపాయల నగదు, ఆటో, ఎలక్ట్రికల్ కట్టర్ స్వాధీనం**

**రాజమహేంద్రవరం (సిటీ) జూన్ 05 సూర్య న్యూస్:** జిల్లాలో పలు ఆలయాల్లో హుండీ దొంగతనాలు చేసిన నిందితుడిని జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ.95,030 నగదు, దొంగతనానికి ఉపయోగించిన ఆటో, ఎలక్ట్రిక్ కట్టర్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఇటీవల వరుసగా ఆలయాల్లో హుండీల్లోని డబ్బులు మాయం కావడంపై ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐపీఎస్ ప్రత్యేక దృష్టి సారించారు.



ఆయన ఆదేశాలతో అదనపు ఎస్పీ (క్రైమ్) అర్జున్ సూచనల మేరకు, సెంట్రల్ జోన్ డీఎస్పీ కె. రమేష్ బాబు పర్యవేక్షణలో %×××% టౌన్ సీఐ వి. అప్పారావు, ఎస్సై అప్పలరాజు నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు.ఈ బృందం లింగంపేట రోడ్డుపై వాహన తనిఖీ నిర్వహించగా, ఓ వ్యక్తి ఆటోలో శంకాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను పారేపల్లి బాబి (25), ఆనూరు గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. ఆలయాల్లో హుండీలు, గేట్ల తాళాలు కట్ చేసి డబ్బు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. బాబి మొత్తం ఐదు కేసుల్లో నేరాలకు పాల్పడ్డట్టు వెల్లడించింది. రాజమహేంద్రవరం %×××% టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు, కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదయ్యాయి. ఇతను యూట్యూబ్‌లో క్రైమ్ సినిమాలు ఎక్కువగా చూసి, అద్దె ఆటోలో తిరుగుతూ గుళ్లను లక్ష్యంగా చేసుకున్నాడు. దొంగతనాలతో వచ్చిన డబ్బుతో గోవా వెళ్లి ఎంజాయ్ చేయాలన్న ఆలోచనలో ఉండగా పోలీసులు పట్టుకున్నారు.గతంలోనూ ఇతనిపై పాయకరావుపేట, తుని, నర్సీపట్నం పోలీస్ స్టేషన్లలో 379 సెక్షన్ కింద కేసులు నమోదయ్యాయి. తాజా కేసులో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.ఈ కేసు ఛేదనలో భాగస్వామ్యం అయిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

# పేటలో బక్రీద్ సందర్భంగా గోవధపై నిషేధం

**మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు**



**చిలకలూరిపేట జూన్ 05సూర్య న్యూస్:** ఈ నెల 7వ తేదీన జరుపుకోనున్న బక్రీద్ పండుగను పురస్కరించుకొని చిలకలూరిపేట పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ పత్రికా ప్రకటన విడుదల చేశారు . గోవధను నిషేధిస్తూ, పశు సంరక్షణ చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పి .శ్రీహరి బాబు స్పష్టం చేశారు.యానిమల్ హస్బెండరీ యాక్ట్ నెం.11/1977 మరియు హైకోర్ట్ ఉత్తర్వులు %భ్రూ% 30. 26505 తేదీ 23-12-2005 గోవద నిషేధం చట్టం పశునిషేధిత సంరక్షణ చట్టం పకడ్బందీగా అమలు చేయబడుతుందని ఆయన తెలిపారు. ఈ చట్టాల ప్రకారం ఆవులను, దూడలను, అలాగే ఇతర ఉపయోగకరమైన పశువులను వధించడం పూర్తిగా నిషేధించబడింది.ఈ ఆదేశాలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ పి .శ్రీహరి బాబు హెచ్చరించారు. పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందాం -తహసీల్దార్ జనార్దన్ రాజు

**వృక్షాలు ప్రకృతిలో పచ్చని దీపాలు -ఎంపీడీఓ గిడ్డయ్య**

**ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి భావితరాలకు భవిష్యత్తునిద్దాం - ఏపీఎం స్వర్ణలత**

**జీవవైవిధ్య మనుగడలకు పచ్చని చెట్లే మూలాధారం - ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని**

**చిన్నగొట్టిగల్లు జూన్ 05 సూర్యన్యూస్:** ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందామని తాసిల్దార్ జనార్ధన్ రాజు పేర్కొన్నారు.గురువారం ఎంపీడీఓ గిడ్డయ్య ఆధ్వర్యంలో మండల అధికారులు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రకృతికి పచ్చని దీపాలు వంటివని అన్నారు. పచ్చని చెట్ల వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని, ఆక్సిజన్ వంటి ప్రాణవాయువులు చెట్లు తోనే వ్యాపిస్తాయన్నారు.వెలుగు ఏపీఎం స్వర్ణలత మాట్లాడుతూ కాలుష్య కారకాలను నివారించే చెట్లను ప్రతి ఒక్కరూ నాటి భావితరాల వారికి భవిష్యత్తునిద్దాం మన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ పచ్చని చెట్లుతోనే జీవవైవిధ్య మనుగడలు సాధ్యం అన్నారు.చెట్లు లేకుంటే ప్రకృతి వికృత రూపం దాల్చి జీవకోటి ప్రాణుల మనుగడలను ప్రశ్నార్థకంగా మారుస్తుందన్నారు. సమాజంలో విద్యావంతులు చైతన్యవంతులై చెట్లు నాటే కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంగా తలపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్డి టి వాసుదేవ కుమార్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి ఏవో ధనలక్ష్మి ఉద్యాన శాఖ అధికారి శివకుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ మనోహర్,మోహన్ రెడ్డి విఆర్వోలు శ్రీనివాసులు, మస్తాన్, మునిరత్నం, శివ, రాధమ్మ సిబ్బంది యోగేష్, శైలజ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



